జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

✆ సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | మంగళవారం 17 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :294 | పేజీలు : 12 | వెల : 3/- | 9440231967 | PRGI No. APTEL/26/A0119,

సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ తె. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



యాక్ట్ ఈస్ట్ పాలసీకి ప్రాధాన్యం

- ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు మనీలాకు ప్రధాని మోదీ
- భారత్–ఆసియాన్ సంబంధాల బలోపేతమే లక్ష్యం..
- నేడు రెండు కీలక అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొననున్న మోదీ
- మనీలాలో ప్రధాని మోదీకు ఘన స్వాగతం

రామోజీరావు జయంతి ఇకపై
రాష్ట్ర పండుగ

- అధికారికంగా నిర్వహిస్తాం.. సీఎం చంద్రబాబు ప్రకటన
- రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో అమిత్ షా, పవన్ కల్యాణ్
- 9 మంది ప్రముఖులకు అవార్డుల ప్రదానం.. ఘనంగా 90వ జయంతి వేడుకలు



విజయవాడ

తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, పద్మవిభూషణ్ స్వర్గీయ రామోజీరావు జయంతిని ఇకపై ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తెలుగు సమాజానికి, రాష్ట్రానికి ఆయన అందించిన విశేష సేవలను చిరస్మరణీయం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రామోజీరావు 90వ జయంతి సందర్భంగా విజయవాడలోని బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026' ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కె. రామ్మోహన్ నాయుడు, రామోజీ గ్రూప్ సంస్థల - మిగతా3లో

సమస్యల పరిష్కారంలో
ఆయనకున్న దార్శనికత అద్భుతం



- హిందీ మాట్లాడని రామోజీరావు వద్ద అంత సమాచారం ఎలా ఉందో నాకు అర్థం కాలేదు: అమిత్ షా
- రామోజీరావు 90వ జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన అమిత్ షా
- వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రతిభావంతులకు రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం
- ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజాస్వామ్య నాలుగో స్తంభాన్ని కాపాడారని ప్రశంస

అమరావతి

మీడియా రంగంలో నైతిక విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు తిరుగులేని ప్రతీకగా నిలిచారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, తన జీవితకాలంలోనే సమాజానికి మార్గదర్శనం చేసే ఒక మహోన్నత వ్యవస్థగా ఎదిగారని ప్రశంసించారు. రామోజీ గ్రూప్ వ్యవస్థాపకులు రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విశిష్ట కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభావంతులకు 'రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల'ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రామోజీ గ్రూప్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్ తదితరులు హాజరయ్యారు. సభనుద్దేశించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ.. తొలుత తాను గొప్పదైన తెలుగు భాషలో - మిగతా3లో



యుద్ధ వేళ విదేశాలపై ఆధారపడే పరిస్థితి ఉండకూడదు!

- స్వదేశీ ఆయుధాలే భారత రక్షణకు అసలైన బలం
- ఆత్మనిర్భరతే యుద్ధ సంసిద్ధతకు పునాది
- ఆపరేషన్ సిందూర్‌తో స్వదేశీ ఆయుధాల సత్తా నిరూపణ
- చైనా కదలికలపై నిరంతర నిఘా.. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

కుటుంబంపై ప్రచారమైన అసత్యాలకు నా ఆత్మకథే సమాధానం!

- మా కుటుంబంపై ఎన్నో అవాస్తవ కథనాలు అల్లారు!
- వాటికి సమాధానంగానే ఆత్మకథ రాశా: సోనియా గాంధీ
- 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ
- రాహుల్, ప్రియాంక సమక్షంలో ఘనంగా కార్యక్రమం



ఏపీలో రెండో విడత పంచాయతీ
ఎన్నికల షెడ్యూల్ విడుదల



- ఈ నెల 29న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు
- 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ
- 24న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన
- మూడు దశల్లో 13,171 పంచాయతీలకు ఎన్నికలు
- స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో గ్రామాల వారీగా షెడ్యూల్ వివరాలు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నెల 29న పోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నవంబర్ 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ, 21న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. నవంబర్ 29న ఉదయం 7 గంటల నుంచి - మిగతా3లో



ఎస్ఐఆర్‌పై ఈసీని నిలదీసేందుకు అనుమతించండి!

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాహుల్‌గాంధీ సహా విపక్ష నేతలు
- 48 ప్రశ్నలతో ప్రశ్నావళి సమర్పణ
- ఓటర్ల తొలగింపు, ఈసీ నిర్ణయాలపై వివరణ కోరిన నేతలు
- ఈ నెల 17న మరోసారి విచారణ

తిరుమలలో వైభవంగా శ్రీవారి పుష్పాల ఊరేగింపు



- పుష్పయాగానికి 9 టన్నుల పుష్పాలు సమర్పణ
- 16 రకాల పూలు.. 6 రకాల పత్రాలతో పుష్పార్చన
- 15వ శతాబ్దం నుంచి కొనసాగుతున్న సంప్రదాయం: టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర

తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తీక మాస శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు సోమవారం వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విరాళంగా అందించిన పుష్పాలను ప్రత్యేక పూజల అనంతరం మంగళవాయిద్యాలు, భక్తుల సందడి - మిగతా3లో



ఇంధన ధరల సెగ.. టోకు ద్రవ్యోల్బణం 12.29 శాతానికి!

- వరుసగా మూడో నెలా పెరుగుదల.. ముడి చమురు, విద్యుత్ ధరల ప్రభావం
- మినరల్ ఆయిల్స్‌లో 45.57 శాతం ద్రవ్యోల్బణం.. సామాన్యులపై ధరల భారం పడే అవకాశం



పాక్ చేతికి లక్ష ఎఫ్‌పీవీ డ్రోన్లు!

- తుర్కియేతో మూడేళ్ల భారీ ఒప్పందం..
- స్వదేశంలోనే తయారీ కేంద్రాల ఏర్పాటు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆయుధ సంపత్తి పెంపుపై పాక్ దృష్టి
- నిఘా నుంచి దాడుల వరకు.. యుద్ధరంగంలో డ్రోన్లదే కీలక పాత్ర

సర్పంచ్ బరిలో 'టేకురుపేట' జోష్... ఘనంగా కల్లూరి సరస్వతి నామినేషన్!



పోరుమామిళ్ల, నవంబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)కడప జిల్లా పోరుమామిళ్ల మండల పరిధిలోని టేకురుపేట గ్రామ పంచాయతీ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి రాజుకుంది. సర్పంచ్ పదవికి జరగనున్న ఎన్నికల్లో పోటీ కోసం కల్లూరి సరస్వతి నేడు తన నామినేషన్‌ను అత్యంత ఘనంగా దాఖలు చేశారు. ఆమె రాకతో టేకురుపేట గ్రామ వీధులన్నీ కోలాహలంగా మారి, పండగ వాతావరణాన్ని తలపించాయి.అభివృద్ధే ధ్యేయంగా... అడుగులు! ఎన్నికల బరిలోకి దిగిన సందర్భంగా కల్లూరి సరస్వతి మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామస్థుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రతి ఒక్కరి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని భరోసా ఇచ్చారు.దిగ్గజ నాయకుల మద్దతుతో బలం..!ఈ నామినేషన్ పర్వానికి స్థానిక రాజకీయ ప్రముఖులు పెద్దఎత్తున తరలివచ్చి అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు కల్లూరు విష్ణువర్ధన్ రెడ్డి కల్లూరి కొండారెడ్డి కల్లూరి భాస్కర్ రెడ్డి కాకర్ల చంద్రయ్య తదితరులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. టేకురుపేటలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన అజెండా అని తేల్చిచెప్పారు.పోటెత్తిన జనసందోహం... నామినేషన్ కార్యక్రమానికి గ్రామస్థులు, అభిమానులు, మద్దతుదారులు భారీ సంఖ్యలో తరలివచ్చి కల్లూరి సరస్వతికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలుపుతూ ఆమెకు విజయాకాంక్షలు చెప్పారు. మొత్తానికి, టేకురుపేట పంచాయతీ ఎన్నికల రణరంగంలో ఈ నామినేషన్ ఘట్టం రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా వేడెక్కించింది!

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీలతో సన్నాహక సమావేశం!

ఎన్నికల విధివిధానాలపై అవగాహన..

రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలకు అధికారుల సమాధానాలు



కూనవరం నవంబర్ 16, (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు)కూనవరం: గ్రామ పంచాయతీ ఎన్నికలు--2026 నిర్వహణకు సంబంధించి సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు, నిబంధనలు, ఎన్నికల ప్రక్రియపై అధికారులు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసి, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. ఆశీర్వాదం, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వి.ఎస్.ఎస్. జగన్నాథరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా యాగంటి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ



బనగానపల్లె:నవంబర్=16 ప్రజాజ్యోతి పవిత్రమైన కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా సతీ సమేతంగా వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించిన ఆలయ అర్చకులు.....ఈకార్యక్రమంలో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,మనోహర్ రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు

ఓం నమః శివాయ!

హర హర మహాదేవ!

శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మొదటి సోమవారం పూజలు



గుంతకల్లు నవంబర్ 16 (ప్రజా జ్యోతి): కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని పట్టణం లోని పక్కిరప్ప కాలనీ రోడ్డు నందు వెలిసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం నందు స్వామివారికి పంచామృత అభిషేకము, బిల్వార్చన, కార్తీక దీపారాధన ఎంతో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన వితరణ కార్యక్రమం మరియు సాయంత్రం అల్పాహార ప్రసాద వితరణ నిర్వహించామని ఆలయ అర్చకులు రాజశేఖర్ స్వాములవారు తెలియజేశారు. శివదీక్ష స్వాములు, భవాని మాల, అయ్యప్ప మాల హనుమాన్ మాల దీక్ష స్వాములు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించాలని తెలియపరిచారు.

నంద్యాల వైస్ చైర్మన్ పదవి మహిళలకు దక్కేనా?




నంద్యాల:నవంబర్=16 ప్రజాజ్యోతి రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ! వైస్ చైర్మన్ పదవికి మహిళలకు అవకాశం కల్పించాలనే చర్చ! విద్యావంతులకు బాధ్యతలు అప్పగిస్తే నగర అభివృద్ధికి మరింత అవకాశం! సమర్థత, విద్యార్హత, ప్రజాసేవకు ప్రాధాన్యత ఇవ్వాలనే అభిప్రాయాలు! మహిళలకు అవకాశం కల్పిస్తే మహిళా సాధికారతకు ప్రోత్సాహం! నంద్యాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అధిష్టానం నిర్ణయం తీసుకోవాలనే ప్రజాభిప్రాయం! విద్యావంతులైన నాయకత్వానికి పట్టం కట్టాలని ఆశాభావం! ఎవరికి అవకాశం కల్పిస్తుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్న నంద్యాల ప్రజలు!

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ



ఆళ్లగడ్డ:నవంబర్=16 ప్రజాజ్యోతి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు మున్నా, కార్యదర్శి లతీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తామని చెబుతున్నప్పటికీ, బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు కళాశాలల యాజమాన్యాల ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల చిత్తూరు జిల్లాలోని ఒక ఇంజినీరింగ్ కళాశాలలో ఫీజుల సమస్య కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వెలుగులోకి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో పేద విద్యార్థులు చదువును కొనసాగించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించే కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ గారికి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దస్తగిరి, సంతోష్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు

గాజులపల్లి ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన



మహానంది, నవంబర్ =16, ప్రజాజ్యోతి సాధారణంగా ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు రాష్ట్రమంతటా ప్రభుత్వ భవనాలపై ఉన్న రాజకీయ నాయకుల ఫోటోలు, పోస్టర్లు, ప్రభుత్వ పథకాల బ్యానర్లు తప్పనిసరిగా తొలగించాలి లేదా మూసివేయాలి కానీ మహానంది మండలం గాజులపల్లి గ్రామం సచివాలయం-1, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శిలాఫలకాలను అలానే వదిలేయడం గమనార్హం. ఎన్నికల కోడ్ వీరికి వర్తించదా అంటూ స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల కోడ్ ఉల్లంఘించే అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

15వ వార్డులో బోరు మరమ్మతు పనులు ప్రారంభం

స్థానిక ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు:

వార్డు ఇంచార్జ్ చింత రాజేష్



ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు పట్టణంలోని 15వ వార్డు సుబ్బారావుపేటలో నాగుల కట్ట సమీపంలో ఉన్న ఉప్పునీటి ట్యాంకు బోరు మరమ్మతు పనులను వార్డు ఇంచార్జ్ చింత రాజేష్ ప్రత్యేక చొరవతో చేపట్టారు. బోరు మరమ్మతులకు గురికావడంతో స్థానికంగా నీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మరమ్మతు పనులు ప్రారంభించారు.వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.నాగుల కట్ట సమీపంలోని బోరు మరమ్మతులు పూర్తయితే స్థానిక ప్రజలకు నీటి వినియోగంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ మరమ్మతు పనుల్లో వార్డు ఇంచార్జ్ చింత రాజేష్‌తో పాటు కురువ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆలమూరు శ్రీ జనార్దనస్వామి వారిని దర్శించుకున్న విజయవాడ భక్తులు.





ఆలమూరు నవంబర్ 16(ప్రజాజ్యోతి):నవ జనార్దన ఆలయాల్లో నాలుగవ క్షేత్రమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి వారిని కార్తిక సోమవారం, సప్తమి, శ్రవణా నక్షత్రం (కోటి సోమవారం) మహా పర్వతనం సందర్భంగా విజయవాడ నుంచి భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు వారికి సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు క్షేత్ర వైశిష్ట్యాన్ని వారికి తెలియజేశారు. దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. నారద ప్రతిష్టిత జనార్దన స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

కార్తీక సోమవారం వేళ శివనామస్మరణతో మార్మోగిన శంఖవరం శివలయం..

శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు..





శంఖవరం, నవంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్): కార్తీక మాసం సోమవారం సందర్భంగాశీ శంఖవరం గ్రామంలోని శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా అర్చకులు రాంపల్లి కుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని కొలిచారు. దీపాల వెలుగులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఉపవాస దీక్షలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శివయ్య అనుగ్రహం పొందారు. భక్తుల రాకతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది.

పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించిన బీసీ ఇందిరారెడ్డి






బనగానపల్లె:నవంబర్=16 ప్రజాజ్యోతి అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మారం మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మధుసూదన్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న బీసీ ఇందిరా రెడ్డి రామాపురంలోని వారి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

సమస్యల పరిష్కారంలో ఆయనకున్న దార్శనికత అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడలేకపోతున్నందుకు సభికులకు క్షమాపణలు తెలిపారు. అనంతరం రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ప్రమాణస్వీకారం చేసిన సమయంలో తీవ్ర రద్దీ వల్ల తన వాహనం ముందుకుపోలేకపోయిందని.. ఆ సమయంలో చంద్రబాబు, రామోజీరావు కలసి తనను వారి కారులో ఎక్కించుకుని గుజరాత్ భవన్‌కు చేర్చారని, ఆ విధంగా రామోజీరావుతో తొలి పరిచయం ఏర్పడిందని వివరించారు. ఆ తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా, కేంద్ర హోంమంత్రిగా నాలుగు సార్లు రామోజీ ఫిల్మ్ సిటీలో ఆయన్ను కలిసే అవకాశం లభించిందని తెలిపారు.

ఎక్కువగా ప్రయాణాలు చేయకపోయినా.. దేశంలో ఏ మారుమూల ఏం జరిగినా రామోజీరావు టేబుల్ వద్దకు పూర్తి సమాచారం ఉండేదని, అది చూసి తాను ఆశ్చర్యపోయానని అమిత్ షా అన్నారు. హిందీ మాట్లాడని రామోజీరావు వద్ద ఉత్తరప్రదేశ్ ఎన్నికల సమయంలో అంత సమాచారం ఉండడం తనకు విస్మయం కలిగించిందని చెప్పారు. ఆనాడు యూపీ ఎన్నికల్లో క్షేత్రస్థాయి పరిస్థితులపై స్పష్టమైన విశ్లేషణ ఇచ్చారని, ఫలితాలు కూడా సరిగ్గా ఆయన చెప్పినట్లే వచ్చాయని గుర్తుచేశారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం తాను ఆయన్ను కలిసినప్పుడు.. ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటువాదం, తీవ్రవాదంపై ఆయన ఇచ్చిన సలహాలు, చూపిన అవగాహన అమోఘమని పేర్కొన్నారు.



దేశ సమస్యల పరిష్కారానికి రామోజీరావు లాంటి వ్యక్తులను గౌరవ సలహాదారుగా తీసుకోవచ్చని తాను ఆ రోజే భావించినట్లు చెప్పారు.

కృష్ణా జిల్లాలోని ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, ఎటువంటి వారసత్వం లేదా జర్నలిజం డిగ్రీ లేకపోయినా కేవలం సంకల్ప బలం, కఠిన శ్రమతో రామోజీరావు 'ఈనాడు'ను ప్రారంభించారని అమిత్ షా గుర్తుచేశారు. తెలుగు ప్రజలకు నిజాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేసి గొప్ప విప్లవం సృష్టించారన్నారు. భారత జర్నలిజం రంగంలో రామోజీరావును కేవలం రామ్‌నాథ్ గోయెంకాతో మాత్రమే పోల్చగలమని వ్యాఖ్యానించారు. సాంకేతిక మార్పులకు అనుగుణంగా ప్రాంతీయ భాషల్లో 24 గంటల వార్తా చానళ్లను ప్రారంభించి 'ఈటీవీ' ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న చివరి రోజుల్లో కూడా మొబైల్ మాధ్యమంలో వార్తలను అందించాలనే తపనతో ఆయన పనిచేశారని చెప్పారు.

కేంద్రంలో గానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ అధికారంలో ఎవరున్నా.. ప్రభుత్వాల ఒత్తిళ్లకు లొంగకుండా తన మీడియా సంస్థల స్వాతంత్ర్యాన్ని రామోజీరావు కాపాడారని అమిత్ షా స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక నష్టాలు, సవాళ్లు ఎదురైనా జర్నలిజం విలువలకు కట్టుబడి ప్రజాస్వామ్య నాలుగో స్తంభాన్ని నిలబెట్టారని కొనియాడారు. 2016లో ఆయనకు పద్మవిభూషణ్ లభించినప్పుడు అది రామోజీరావు ఒక్కరికే కాకుండా మొత్తం జర్నలిజం రంగానికి, తెలుగువారి ఆత్మగౌరవానికి దక్కిన గౌరవమని గుజరాతీ పత్రికలు రాశాయని గుర్తుచేశారు. రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా భారతీయ సినీ రంగానికి ఆయన చేసిన సేవలు అద్వితీయమని ప్రశంసించారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ, యూత్ ఐకాన్, ప్రజాసేవ, కళలు-సంస్కృతి, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, జర్నలిజం, మహిళా సాధికారత తదితర 9 విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి ఈ కార్యక్రమంలో అవార్డులను అందజేశారు. జీవితంలో ఎన్నో అవార్డులు రావచ్చని, కానీ రామోజీరావు పేరుతో ఇచ్చే పురస్కారాన్ని అందుకోవడం ఎంతో ప్రత్యేకమైన గౌరవమని అవార్డు గ్రహీతలకు అమిత్ షా అభినందనలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సంస్కరణలు, అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

రామోజీరావు జయంతి ఇకపై రాష్ట్ర పండుగ

-మొదటిపేజీ తరువాయి

సీఎండీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావుతో 45 ఏళ్ల అనుబంధం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. రామోజీరావుతో తనకు 1980 నుంచి సుమారు 45 ఏళ్లకు పైగా అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. తాను తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో రామోజీరావు చెప్పిన మాటలను ప్రస్తావించారు. ప్రభుత్వం నుంచి తనకు గానీ, తన సంస్థకు చెందిన వ్యక్తులకు గానీ ఎలాంటి ప్రత్యేక ప్రయోజనాలు కోరబోనని, అదే విధంగా ప్రభుత్వ వ్యవహారాల్లో తమ సంస్థ విషయంలో అనుకూలంగా వార్తలు రాయాలని లేదా ప్రతికూల వార్తలు రాయకూడదని తాను ఎప్పుడూ అడగకూడదని స్పష్టం చేశారని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తే మద్దతుగా నిలుస్తానని, తప్పు చేస్తే విమర్శించడానికి వెనుకాడనని రామోజీరావు నిర్మొహమాటంగా చెప్పేవారని చంద్రబాబు గుర్తుచేశారు. విలువలకు కట్టుబడి పనిచేయడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు.

ఈనాడు విశ్వసనీయతకు నిదర్శనం

ఈనాడు పత్రిక విశ్వసనీయతను ప్రస్తావిస్తూ.. రాత్రి టీవీల్లో వార్తలు చూసినప్పటికీ, మరుసటి రోజు ఉదయం ఈనాడు పత్రికలో వచ్చిన సమాచారంతో వాటిని నిర్ధారించుకునే స్థాయిలో రామోజీరావు విశ్వసనీయతను సంపాదించారని చంద్రబాబు పేర్కొన్నారు. ఆధారాలు ఉంటే తనపై వచ్చిన వార్తలను కూడా ప్రచురించేందుకు జర్నలిస్టులకు స్వేచ్ఛనిచ్చిన వ్యక్తి అని ప్రశంసించారు. సాధారణ వ్యక్తులను గుర్తించి, వారిలోని ప్రతిభను వెలికితీసి అసాధారణ స్థాయికి తీసుకెళ్లిన మార్గదర్శకుడని అభివర్ణించారు.

అమరావతి పేరులోనూ రామోజీ ముద్ర

ఆంధ్రప్రదేశ్ రాజధానికి అమరావతి పేరు నిర్ణయించడంలో



రామోజీరావు చేసిన పరిశోధన, సూచనలు కీలకమని చంద్రబాబు గుర్తుచేశారు. అమరావతి పేరుకు ఉన్న చారిత్రక, శాస్త్రీయ ప్రాధాన్యాన్ని అధ్యయనం చేసి తనకు వివరించారని తెలిపారు. ఆ పేరు ప్రజల ఆమోదం పొందిందని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణానికి రామోజీ గ్రూప్ తరఫున రూ.10 కోట్ల విరాళం అందించారని వెల్లడించారు. కరోనా సమయంలోనూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెరో రూ.10 కోట్ల చొప్పున సాయం చేశారని గుర్తుచేశారు.

విపత్తుల సమయంలో ప్రజలకు అండగా

లాతూర్ భూకంపం, సునామీ, హుద్‌హుద్ వంటి ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు రామోజీరావు అండగా నిలిచారని చంద్రబాబు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన విరాళాలకు పూర్తి లెక్కలు చూపించడం ద్వారా పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చారని కొనియాడారు. జీవిత చరమాంకంలో అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలోనూ ఆయనను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు జరిగాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తన సిద్ధాంతాల విషయంలో రాజీ పడకుండా నిలబడిన వ్యక్తి రామోజీరావు అని పేర్కొన్నారు. ఆయన తెలుగు జాతికి ఒక గొప్ప ఆస్తి అని, యువతకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు.

9 మంది ప్రముఖులకు ఎక్సలెన్స్ అవార్డులు

జర్నలిజం, కళలు--సంస్కృతి, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మహిళా సాధికారత, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, యూత్ ఐకాన్, విద్య--వైద్యం తదితర రంగాల్లో విశేష సేవలు అందించిన తొమ్మిది మంది ప్రముఖులకు రామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచి సమాజానికి సేవలందించిన వారిని ఈ అవార్డుల ద్వారా గౌరవించారు. అవార్డు గ్రహీతలకు, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్‌కు, వారి కుటుంబ సభ్యులకు చంద్రబాబు అభినందనలు తెలిపారు.

రామోజీ విలువలను ముందుకు తీసుకెళ్లాలి

రామోజీరావు తమ కుటుంబానికి ఆస్తులతో పాటు సమాజ హితం కోసం నిలబడాల్సిన గొప్ప బాధ్యతను కూడా అందించారని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, విలువలను భవిష్యత్తు తరాలకు అందించాలని రామోజీ కుటుంబ సభ్యులకు సూచించారు. తెలుగు భాష, సంస్కృతి, మీడియా, పారిశ్రామిక రంగాలతో పాటు సమాజంలోని అనేక రంగాలకు రామోజీరావు చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు సీఎం ప్రకటించారు.

ఘనంగా ప్రముఖుల హాజరు

రామోజీరావు 90వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్ తదితరులు రామోజీరావుకు నివాళులర్పించారు. అవార్డుల ప్రదానం, ప్రముఖుల ప్రసంగాలతో కార్యక్రమం ఘనంగా జరిగింది.

ర్యాలీల హోరు.. నామినేషన్ల జోరు!

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో రెండో విడత పురపోరుకు నామినేషన్ల పర్వం ముగిసింది. చివరి రోజైన సోమవారం అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామపత్రాలు దాఖలు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీలుగా నామినేషన్ కేంద్రాలకు చేరుకుని తమ బలాన్ని చాటుకునే ప్రయత్నం చేశారు. వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభ్యర్థుల ర్యాలీలతో సందడి వాతావరణం నెలకొంది.

తాడేపల్లి మేయర్ అభ్యర్థిగా ఏడుకొండలు

మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా కూటమి తరఫున తెలుగుదేశం నేత పేరం ఏడుకొండలు నామినేషన్ దాఖలు చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా టీడీపీ నుంచి నాగసరపు రూపేష్ గుప్తా నామపత్రం సమర్పించగా, వైఎస్సార్‌సీపీ తరఫున షేక్ ఖాజావలి బరిలో నిలిచారు. విజయనగరం జిల్లా రాజాం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా జనసేన తరఫున బనిశెట్టి సౌజన్యలత నామినేషన్ వేశారు. కృష్ణా జిల్లా గుడివాడ మున్సిపాలిటీలో చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి మరిదు కరుణ ర్యాలీగా వెళ్లి నామపత్రాలు సమర్పించారు. మరోవైపు, అనుమతులు లేవంటూ వైఎస్సార్‌సీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి మెరుగుమాల ప్రవీణ ర్యాలీని పోలీసులు అడ్డుకుని, మరో మార్గంలో వెళ్లాలని సూచించారు.

భారీ ర్యాలీలతో అభ్యర్థుల సందడి

గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు భారీ ర్యాలీలతో వచ్చి నామినేషన్లు



దాఖలు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానానికి టీడీపీ తరఫున బసవ వీరవెంకట సత్యరామకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ నుంచి ఇందుగపల్లి బలరామకృష్ణ, కాంగ్రెస్ తరఫున కడలి రామారావు నామపత్రాలు సమర్పించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా టీడీపీ తరఫున ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ప్రమీల నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున బొడ్డేపల్లి అజంతా కుమారి నామపత్రం సమర్పించారు.

బ్యాలెట్ పత్రంలో నోటా గుర్తు

స్థానిక సంస్థల ఎన్నికల్లో గుర్తుల కేటాయింపుపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలకు ఎన్నికల గుర్తుల కేటాయింపునకు సంబంధించి మార్గదర్శకాలను ప్రకటించింది. మేయర్, వార్డు సభ్యుల ఎన్నికల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు గతంలో కేటాయించిన గుర్తులే అమలులో ఉంటాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ప్రక్కలంక పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా యాళ్ళ బాబురావు నామినేషన్ దాఖలు

.గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా



తాళ్లపూడి, నవంబర్ 16, ప్రజాజ్యోతి న్యూస్తాళ్లపూడి మండలం ప్రక్కలంక గ్రామపంచా యతీ సర్పంచ్ ఎన్నికల్లో యాళ్ళ బాబురావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తునతరలిరావ డంతో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. నామినేషన్ అనంతరం బాబురావు మాట్లాడుతూ ప్రక్కలంక అభివృద్ధి కోసమే తాను బరిలోకి దిగాననిగ్రామంలోని ప్రతి వీధి సమస్య , ప్రతి కుటుంబం కష్టం తనకు తెలుసని, గ్రామస్తులందరినీ కలుపుకుని గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.గతంలో తన కుమార్తె సర్పంచ్ గా ఉన్న హయాంలో గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు, పారిశుధ్యం వంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయని ఆ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికే తాను పోటీ చేస్తున్నానని బాబురావు అన్నారు. గ్రామస్తుల ఆశీస్సులతో గెలిచి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు

ఫాకల్టీ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానం



చింతూరు నవంబర్ 16ప్రజాజ్యోతి చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ప్రాతిపదికన సివిక్స్ సబ్జెక్టు బోధించుటకు అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కే.రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబందిత సబ్జెక్ట్ నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని తప్పనిసరిగా 55 శాతం ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతకు సంబందించిన సర్టిఫికెట్స్, రెండు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకోని 21/11/2026 శనివారం సాయంత్రం 5 లోపల జూనియర్ కళాశాల చింతూరు నందు అందజేయాలని తెలియజేసారు.

ఆమదాలవలస పురపాలక ఎన్నికలకు మొత్తం 154 నామినేషన్ల దాఖలు



ఆమదాలవలస, నవంబర్ 16; పురపాలక సంఘ సాధారణ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సోమవారం తుది గడువుతో ముగియగా, మూడు రోజుల్లో చైర్‌పర్సన్, 28 వార్డు కౌన్సిలర్ స్థానాలకు కలిపి మొత్తం 154 నామినేషన్లు దాఖలైనట్లు సహాయ ఎన్నికల అధికారి, పురపాలక కమిషనర్ టి రవి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. చివరి రోజైన సోమవారం ఒక్కరోజే 114 నామినేషన్ పత్రాలు అందగా, పట్టణంలోని 28 వార్డుల కౌన్సిలర్ స్థానాలకు సోమవారం దాఖలైన 110 నామినేషన్లతో కలిపి ఇప్పటివరకు మొత్తం 148 నామినేషన్లు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. కౌన్సిలర్ స్థానాలకు అందిన 148 నామినేషన్లలో తెదేపా తరఫున 62, వైకాపా నుంచి 60, జనసేన తరఫున 13, భాజపా నుంచి 5, స్వతంత్ర అభ్యర్థులుగా 8 నామినేషన్లు దాఖలయ్యాయని వివరించారు.చైర్‌పర్సన్ పదవికి సంబంధించి సోమవారం దాఖలైన 4 నామినేషన్లతో కలిపి మొత్తం 6 నామినేషన్ పత్రాలు అందాయని కమిషనర్ వెల్లడించారు. ఇందులో తెదేపా తరఫున 3, వైకాపా నుంచి 2, కాంగ్రెస్ తరఫున 1 నామినేషన్ సమర్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా, పూర్తి పారదర్శకంగా ముగిసిందని, తదుపరి షెడ్యూల్ ప్రకారం మంగళవారం నామినేషన్ల పరిశీలన చేపడుతామని పేర్కొన్నారు.

తిరుమలలో వైభవంగా శ్రీవారి పుష్పాల ఊరేగింపు

-మొదటిపేజీ తరువాయి

మధ్య శ్రీవారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు.

ప్రత్యేక పూజల అనంతరం పుష్పాల ఊరేగింపు

తిరుమలలోని కల్యాణవేదిక వద్ద ఉన్న ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీటీడీ సాధికార మండలి చైర్మన్, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకెళ్లారు.

దోష నివారణ కోసం పుష్పయాగం

ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్, ఈవో ముద్దాడ రవిచంద్ర మాట్లాడుతూ.. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో తెలిసీ తెలియక జరిగిన దోషాల నివారణార్థం పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. బ్రహ్మోత్సవాల అనంతరం కార్తీక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్రం రోజున ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తారని వివరించారు. లోకకల్యాణం కోసం 15వ శతాబ్దం నుంచే పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యలో నిలిచిపోయిన ఈ ఉత్సవాన్ని టీటీడీ 1980 నుంచి తిరిగి పునరుద్ధరించి నిర్వహిస్తోందని వెల్లడించారు.

చింతలచెరువు సర్పంచ్ అభ్యర్థిగా గంగసాని సౌభాగ్యమ్మ నామినేషన్ దాఖలు



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి)బద్వేల్ మండలం చింతలచెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గంగసాని సౌభాగ్యమ్మ నామినేషన్ దాఖలు చేశారు. మాజీ సర్పంచ్ గంగసాని జయసుబ్బారెడ్డి తల్లి అయిన సౌభాగ్యమ్మ పుట్టాయపల్లె సచివాలయంలో ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.

తిమ్మారెడ్డిపల్లె సమగ్ర అభివృద్ధే నా ఏకైక లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి చిట్టిబోయిన కోనయ్య వెల్లడి

చిట్టిబోయిన దుర్గయ్య, గురమ్మల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం



పోరుమామిళ్ల నవంబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డిపల్లె పంచాయతీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిట్టిబోయిన కోనయ్య తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామంలోని ప్రతి గడపకూ వెళ్తూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా చిట్టిబోయిన కోనయ్య మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలోని గ్రామాలు, కాలనీల సమగ్ర అభివృద్ధే తన ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పదవి కోసం కాకుండా ప్రజాసేవ చేయాలనే తపనతోనే బరిలోకి దిగానని, కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే తిమ్మారెడ్డిపల్లెను మండలంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని కోనయ్య స్పష్టం చేశారు.కోనయ్య ప్రధాన హామీలు అంతర్గత సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల (డ్రైనేజీ) నిర్మాణం ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగుదల. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతర కృషి ప్రధాన మద్దతుదారు చిట్టిబోయిన దుర్గయ్య, బలపరిచేవారు చిట్టిబోయిన గురమ్మల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కోనయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.... కట్టా వేణుగోపాల్ రావు

కూటమి బలపరిచిన కట్టా వేణుగోపాల్ రావు నామినేషన్



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్(రాఘవేంద్ర) కూటమి బలపరిచిన దేవనకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కట్టా వేణుగోపాల్ రావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి,వివిధ దేవాలయాలకు తిరుగుతూ అనంతరం నామినేషన్ కేంద్రానికి చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూటమి జనసేన బీజేపీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని కట్టా వేణుగోపాల్ రావు తెలిపారు. తనపై నమ్మకంతో మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి విజయాన్ని అందించాలని గ్రామ ప్రజలను కోరారు.

చింతలపల్లి సర్పంచ్ అభ్యర్థిగా గంధం విజయ్ భాస్కర్ నామినేషన్ దాఖలు

గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం గంధం విజయ్ భాస్కర్



కలసపాడు నవంబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)కలసపాడు మండల పరిధిలోని చింతలపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గంధం విజయ్ భాస్కర్ సోమవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రతిపాదకుడు ఖనిజం పాములేటి సమక్షంలో ఆయన తన అఫిడవిట్ మరియు ఇతర ధృవపత్రాలను పరిశీలన నిమిత్తం అధికారులకు అందజేశారు.నాయకులు, కార్యకర్తల కోలాహలం నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ముందు చింతలపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పార్టీ జెండాలు, నినాదాలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా, పరిమిత సంఖ్యలో ముఖ్య నాయకులతో కలిసి ఆయన రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.. నామినేషన్ దాఖలు అనంతరం గంధం విజయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆశీస్సులతోనే తాను ఎన్నికల బరిలో నిలిచానని తెలిపారు. చింతలపల్లి పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, అంతర్గత రోడ్ల నిర్మాణం మరియు పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ అధిష్టానం, స్థానిక నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా కృషి చేస్తానని, గ్రామ ప్రజలు తనను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక నేతల సంపూర్ణ మద్దతు ఈ కార్యక్రమంలో ప్రతిపాదకుడు ఖనిజం పాములేటితో పాటు స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ్ భాస్కర్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తికి పట్టం కట్టాలని వారు గ్రామస్తులను కోరారు. విజయ్ భాస్కర్ నామినేషన్ దాఖలుతో చింతలపల్లి పంచాయతీ ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది.

కార్తీక సోమవారం వేళ.. శివభక్తులకు అన్నప్రసాద సేవ

బుట్టాయిగూడెం శివాలయంలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

తోటపల్లి వాసులు దుద్దుకూరి కోటేశ్వరరావు కుటుంబ సభ్యుల సేవాభావం





ఎటపాక, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): కార్తీక మాసపు తొలి సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ త్రయంబకేశ్వర స్వామి వారి ఆలయం భక్తుల సందడితో కళకళలాడింది. కార్తీక మాస పవిత్రతను పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని పరమశివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీపారాధనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ఆలయ అర్చకులు గొట్టుపుల్ల కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటపాక మండలం తోటపల్లి గ్రామానికి చెందిన దుద్దుకూరి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆప్యాయంగా అన్నప్రసాదం అందిస్తూ తమ భక్తిభావాన్ని, సేవానిరతిని చాటుకున్నారు. స్వామివారి దర్శనంతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు దాతల కుటుంబ సభ్యుల సేవాభావాన్ని అభినందించారు. కార్తీక మాసంలో శివారాధనతో పాటు తోటి భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆధ్యాత్మిక తృప్తినిస్తుందని పలువురు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ఆత్మీయతను పంచుతాయని తెలిపారు.


సొంత పార్టీ అభ్యర్థి ఓటమికి కొందరు పెద్ద మనుషులు రహస్య ఒప్పందాలు

–రహస్య ప్రేమికుల్ల రాత్రుల్లో పెద్దమనుషులు సమావేశాలు

–సొంతింటికి నిప్పు పెట్టి పక్కింటికి దీపం పెడుతున్న మేధావులు

–గెలుపు మత్తులో జోగుతున్న వాడిని ఓడించడం చాలా సులువు వాడి వెంటే ఉండి నువ్వే రాజువి అని భజన చేయిస్తే చాలు!"

– అడవిలో ఉన్న చెట్లను నరికడానికి



హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: నవంబర్ 16: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో: హిందూపురం మండలం కిరికెర గ్రామపంచాయతీ వినాయక నగర్ మాజీ హిందూపురం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు (ఎలెక్టెడ్) జిల్లెడుగుంట అంజి మాట్లాడుతూ గతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనలు కొంతమంది అభ్యర్థులు తెలిపిన ఓటమి కారణాలు రాజకీయ విశ్లేషకులు గతంలో ఈ క్రింది విధంగా తెలిపిన సంఘటనలు తెలుసుకుంటే గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామాలలో గ్రామ స్వరాజ్యానికి పునాదిరాళ్లుగా నిల్వవలసిన పంచాయతీ ఎన్నికల్లో వేళల్లో గ్రామీణ రాజకీయం నైతిక విలువలను తుంగలో తొక్కుతూ చీకటి క్రీడా చెరలేచింది ప్రజా తీర్పును ప్రభావితం చేసే క్రమంలో ప్రత్యక్ష పోరాటాల కంటే జరుగుతున్న లోపాయికారీ ఒప్పంద వ్యూహాలు గ్రామాలలో అత్యంత జుగుప్సాకరమైన సంఘటనలు చర్చకు దారులు తీస్తున్నాయి గ్రామంలో భవిష్యత్తు ఎన్నికల సమయంలో ఎన్నికల సమరంలోకి "ఏ " అనే ఒక పక్షం తరపున ఒక వ్యక్తి అభ్యర్థిగ ప్రజా క్షేత్రంలో నిలబడ్డాడు సిద్ధాంతపరంగా గాను సంస్థాగతం గాను అభ్యర్థి విజయానికి బాటలో వేయాల్సిన బాధ్యత ఆ పక్షంలోని స్థానిక శ్రేణులు ముఖ్య నాయకుల పై ఉంది కానీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా అత్యంత విస్మయాన్ని కలిగించాయి "బి"అనే పక్షం "ఏ" అనే పక్షానికి ప్రత్యక్షంగా ఎదుర్కోవడం సాధ్యం కాకపోవడంతో"ఏ "పక్షానికి బలంగా దెబ్బ కొట్టాల్సిన అవసరం లేకుండా "ఏ"పక్షంలో ఉన్న కొంత మంది సొంత గూటిలోని కొందరు ముసుగు వీరులులను కొన్ని లోపాయి కారి ఒప్పందాల వల్ల "బి"పక్షం లోపర్చుకొని "ఏ"పక్షం అభ్యర్థినీ పునాదులను పెకిలించే పనిలో కొంతమంది నిమగ్నం అయ్యారు పగటిపూట సొంత పక్షం జెండా నీడలో నిలబడి ఆదర్శాల గురించి విజేత గురించి గంభీరమైన ఉపన్యాసాలు దంచే కొందరు నాయకులు రాత్రి చీకట్లు కొమ్ముకొనే అసలు రూపాన్ని బయటపెట్టేవారు ప్రత్యర్థి శిబిరంలో రహస్య ప్రేమికుల అంటగాగుతూ సొంత పార్టీ అభ్యర్థి ఓటమి కావాల్సిన వ్యూహరచనల్లో భాగస్వాములయ్యారు అది కేవలం రాజకీయ వ్యూహం కాదు నమ్మిన సిద్ధాంతానికి కన్నతల్లి లాంటి సంస్థకు చేసిన అక్షరాల విశ్వాసఘాతకం రాజకీయ పరిభాషలో దీనిని కొవ్వాట్ ఆపరేషన్ అనాలా లేక అధికారం కోసం ఆత్మను అమ్ముకునే అవకాశవాద వ్యాపారస్తులు అనాలా అన్నది విజ్ఞులైన ఆ గ్రామ ప్రజలలు అర్థం చేసుకోవాలి ఒకవైపు సొంత అభ్యర్థిని గెలుపు కోసం సామాన్య కార్యకర్త తన చెమటను రక్తాన్ని ధారపోస్తుంటే మరోవైపు అదేపక్షంలోని కొంతమంది పెద్ద మనుషులు మాత్రం ఎదుటి వర్గం వారు విసిరే తాత్కాలిక ప్రయోజనాలకు అదృశ్య ఒప్పందాలకు తలగ్గి సొంత ఓటు బ్యాంకు ను చీల్చేతుకు చాప కింద నీరులా పనిచేస్తున్నారు న్యాయ శాస్త్ర పరిభాషలో చెప్పాలంటే నేరం చేయడానికి ప్రత్యక్షంగా ఆయుధం పట్టవలసిన అవసరం లేదు నేరస్తుడికి దారి చూపడం రక్షణ కవచంలా నిలబడడం కూడా అంతే తీవ్రమైన నేరం సొంత పక్షంలో ఉంటూ పరోక్షంగా ప్రత్యర్థుల గెలుపు కోసం పనిచేసిన ఆ నాయకులు తీరు కూడా అచ్చం అదే కోవలోకి వస్తుంది సొంత అభ్యర్థిని వెన్నుపోటు పొడవడం ద్వారా తాము ఏదో సాధించమని వారు భ్రమపడవచ్చు కానీ ఆ ద్వంద్వనీతి అంతిమంగా వారి రాజకీయ అస్తిత్వానికి గొడ్డలిపెట్టుగా మారుతుంది అన్న సత్యాన్ని విస్మరించారు కంచె చేను మెయ్యడం అనే నానుడికి నిలువెత్తు నిదర్శనంగా మారిన ఆ పరిణామాలను గ్రామ ప్రజలు నిషితంగా గమనిస్తున్నారు పైకి నవ్వుతూ పలకరించే ప్రతి ముఖం వెనుక ఉన్న ఆసలు ఉద్దేశాలను జరుగుతున్న చీకటి ఒప్పందాలను సామాన్యుడు అర్థం చేసుకోలేరు అనుకోవడం అవివేకం ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయమూర్తులు ప్రజలే చరిత్రలో జరిగిన ప్రతి ఎన్నికల్లో విజేతలను మరియు ఇటువంటి నమ్మకద్రోహం చేసిన వ్యక్తులను కూడా చరిత్ర అత్యంత కఠినంగా నమోదు చేసుకుంటుంది . ఎన్నికల సమయంలో నిలబడే ప్రతి ఒక్క అభ్యర్థి కేవలం చుట్టూ మావారు ఉన్నారు అనే అపోహలో ఉండకుండా ప్రతి ఒక్క విషయాన్ని గమనిస్తూ మన పక్షంలో ఉన్న వ్యక్తుల ప్రత్యర్థి పక్షంలో ఉన్న వ్యక్తులు కదలికలు వారి మాటలు గ్రామంలో యదార్థంగా జరుగుతున్న సంఘటనలు బలం బలహీనత గమనించి వాటికి సంబంధించిన వ్యూహరచన చేసుకుంటూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా అభ్యర్థులు ఉండాలి . ప్రత్యర్థి వర్గంతో రహస్య సంబంధాలు బహిరంగంగా ప్రత్యర్థిని విమర్శిస్తూనే తెరవనుక వారి ప్రధాన అనుచరులతో రహస్యంగా సమావేశాలు వంటివి చేస్తున్నటువంటి వ్యక్తులపై వారి కదలికల పట్ల నిఘా ఉంచాలి మీ పక్షం వారి మధ్యనే గొడవలు సృష్టించి శాంతిభద్రతలకు విగాఘం కలిగించి ప్రజల్లోకి చెడు సందేశం పంపించేటువంటి వారిపట్ల అప్రమత్తగా మెలగడం మీ యొక్క సమర్థత బట్టి ఉంటది మనకు ఇటువంటి రాజకీయాలు కొత్తవి కాదు గతంలో మనం చదివిన చరిత్రలో జరిగిన యుద్ధాల గురించి పూర్తిగా తెలుసుకుంటే ఎవరి పట్ల ఎలా మసులుకోవాలి అర్థమవుతుంది శత్రువు బాణం కంటే మన పక్కనే ఉండి నవ్వుతూ మనకు వెన్నుపోటు పొడిచే మిత్రుడి అత్యంత ప్రమాదకరం బహిరంగ శత్రువు కంటే.. మౌనంగా ఉంటూ కుట్ర చేసే సొంత పార్టీ నాయకుడే అత్యంత ప్రమాదకరం ఎంతోమంది రాజకీయ విశ్లేషకులు తమ విశ్లేషణలో ఇటువంటి విషయాలు ఎన్నో తెలిపినారు అనీ ఈ సందర్భంగా జిల్లేడుగుంట అంజి తెలియజేశారు

మానవసేవే మాధవసేవ.. అన్నదాన సేవలో ముదిగొండ వినయ్!

బుట్టాయిగూడెం శివాలయంలో సేవాభావం చాటుతున్న నెల్లిపాక వాసి

ఆప్యాయతతో అన్నప్రసాదం వడ్డిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సమాజ సేవకుడు

ఎటపాక, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): 'మానవసేవే మాధవసేవ', 'అన్నదానం మహాదానం' అనే ఆర్యోక్తులను కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో చూపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు నెల్లిపాక గ్రామానికి చెందిన యువ సమాజ సేవకుడు ముదిగొండ వినయ్. ఆకలితో ఉన్నవారి కడుపు నింపడమే పరమార్థంగా భావిస్తూ, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ త్రయంబకేశ్వర స్వామివారి ఆలయంలో దాతల సహకారంతో భక్తులకు ప్రతి సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ పవిత్ర కార్యంలో ముదిగొండ వినయ్ స్వయంగా భాగస్వాములై, ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎంతో ఆప్యాయతతో అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ తన సేవా నిరతిని చాటుకుంటున్నారు. దైవభక్తితో పాటు మానవతా విలువలకు పెద్దపీట వేస్తూ, భక్తులకు చిరునవ్వుతో సేవ చేస్తున్న ఆయన తీరు స్థానికులు, భక్తుల నుండి విశేష ప్రశంసలు అందుకుంటోంది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం ద్వారానే సమాజం



లో సామాజిక స్పృహ, మానవత్వం పరిమళిస్తాయని పలువురు పెద్దలు అభిప్రాయపడుతున్నారు. నేటి యువత కూడా వినయ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఇటువంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

పోరుమామిళ్ల రాజకీయాల్లో సరికొత్త సంచలనం జనసంద్రమైన వీధులు!



పోరుమామిళ్ల నవంబర్ 16,(ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సమరం ఒక్కసారిగా వేడెక్కింది. బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి వర్గం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి షేక్ సునిహ సోమవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమం ఒక భారీ బహిరంగ సభను తలపిస్తూ పోరుమామిళ్ల రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది. వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావడంతో పట్టణ వీధులన్నీ జనసంద్రంగా మారాయి.తండ్రి ఆశయాల వారసురాలిగా రంగంలోకి..గత మూడు దశాబ్దాలుగా పోరుమామిళ్ల ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ నాయకుడు షేక్ అన్వర్ భాష (అలియాస్ అల్లా) కుమార్తె సునిహకు ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం దక్కడం పంచాయతీ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. అన్వర్ భాషకు ఉన్న ప్రజాదరణ, సునిహ విద్యావంతురాలు కావడంతో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య మద్దతు లభిస్తోంది. పాత తరం నాయకత్వ అనుభవం, కొత్త తరం ఉత్సాహం కలగలిసి ఈ నామినేషన్ ర్యాలీకి విశేష స్పందన తీసుకువచ్చాయి. జనప్రవాహాన్ని తలపించిన ర్యాలీ ఉదయం నుంచే పంచాయతీ పరిధిలోని వివిధ వార్డులు, కాలనీల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ముఖ్యంగా మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. డప్పు వాయిద్యాలు, నినాదాలతో సాగిన నామినేషన్ ర్యాలీ పోరుమామిళ్ల ప్రధాన రహదారులను ముంచెత్తింది. ర్యాలీ పొడవునా ప్రజలు సునిహకు, నల్లేరు విశ్వనాథరెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సునిహ తన నామినేషన్ పత్రాలను అందజేశారు. పోరుమామిళ్లను నంబర్ వన్ చేస్తాం: నల్లేరు విశ్వనాథరెడ్డి నామినేషన్ అనంతరం బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసిరారు. “ఈ రోజు కనిపిస్తున్న ఈ జనసందోహం కేవలం నామినేషన్ ర్యాలీ మాత్రమే కాదు, రాబోయే ఎన్నికల్లో పోరుమామిళ్ల ప్రజలు సాధించబోయే చారిత్రాత్మక విజయానికి నాంది” అని ఆయన అభివర్ణించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలే లక్ష్యం ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్య వ్యవస్థ, అంతర్గత రహదారుల నిర్మాణంతో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీని అభివృద్ధిలో జిల్లాలోనే నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ప్రజా ఆశీర్వాదం మూడు దశాబ్దాలుగా ప్రజల మధ్యే ఉన్న అన్వర్ భాష కుటుంబానికి ప్రజల ఆశీర్వాదం పుష్కలంగా ఉందని, సునిహ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు, యువజన, మహిళా విభాగపు ప్రతినిధులు, భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

పాలకొల్లు మున్సిపల్ చైర్ పర్సన్ కూటమి అభ్యర్థి ఉషారాణి నామినేషన్ దాఖలు


కూటమి శ్రేణులతో ర్యాలీ లో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు.



పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 16. పాలకొల్లు మున్సిపల్ చైర్ పర్సన్ కూటమి అభ్యర్థి ఉషారాణి కూటమి మున్సిపల్ కౌన్సిలర్స్ అభ్యర్థులు సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నామినేషన్ లు దాఖలు చేశారు. కూటమి అభ్యర్థులు నామినేషన్ లు వెయ్యటానికి పూలపల్లి వై జంక్షన్ నుండి మెయిన్ రోడ్ మీదుగా కూటమి శ్రేణులతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీగా బయలుదేరగా మంత్రి నిమ్మల రామానాయుడు ర్యాలీలో పాల్గొన్నారు. స్వయంగా ముందు వరుసలో ఉండి మోటార్ సైకిల్ నడుపుతూ కూటమి నాయకులను ఉత్సాహపరుస్తూ ముందుకు సాగారు. చైర్ పర్సన్, కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ ల అనంతరం మంత్రి నిమ్మల పాత్రికేయులతో ముచ్చటించారు. వార్ వన్ సైడ్ అయ్యేలా, మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో గొడ్డలి పార్టీని రాజకీయంగా, పూర్తిగా సమాధి చేసేలా ప్రజలు తీర్పు ఇవ్వనున్నారన్నారు. అధికార పార్టీని గెలిపించుకుంటేనే మరింత అభివృద్ధి సాధ్యమనే తారక మంత్రాన్ని విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ పాలనకు, స్థానిక సంస్థల ఎన్నికల విజయాన్ని ప్రజలు రిటర్న్ గిఫ్ట్ గా ఇచ్చారు. ప్రస్తుత ఎన్నికల ఫలితాల్లో కూడా అదే జరగబోతోందని అన్నారు. కూటమి సమర్థ నాయకత్వాన్ని, జవాబుదారుతనాన్ని, “అభివృద్ధి,” “సంక్షేమం” జోడు గుర్రాలుగా భావించి డబుల్ ఇంజన్ సర్కార్ త్రిబుల్ ఇంజన్ గా నడుపుతున్న తీరుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు..రాబోయే 2029 ఎన్నికల ఫలితాలకు, ఇప్పటి స్థానిక ఎన్నికల ఫలితాలను సూచిక గా భావించవచ్చు నని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనకు, స్థానిక ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలిచ్చిన అఖండ మెజారిటీని, అద్భుత విజయాన్ని గుండెల్లో పెట్టుకుంటామన్నారు. రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో, పంచాయితీ ఎన్నికల్లో కుటమి గెలుపు ఖాయమన్నారు. గొడ్డలి పార్టీ వస్తే ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ , శాంతి భద్రతలు ఉండవనీ ప్రజలు భయపడుతున్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే, గొడ్డలి పార్టీ అరాచకాలను అరికట్టామని అన్నారు. నేటి కూటమి రామరాజ్యాన్ని, నాటి గొడ్డలి పార్టీ రాక్షస పాలనను ప్రజలు అనుక్షణం గుర్తు చేసుకుంటూ ఉండాలన్నారు.ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

వేడంగి శివాలయంలో ఘనంగా జరిగిన లక్ష పత్రి పూజలు.

పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం నవంబర్ 16. వేడంగి లో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద కార్తీక సోమవారం సందర్భంగా స్థానిక హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పార్వతి పరమేశ్వరులకు లక్షపత్రి పూజా మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వేద పండితులు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం. పార్వతి దేవి అమ్మవారికి కుంకుమ పూజ అనంతరం మారేడు పత్రితో లక్షపత్రి పూజలు జరిపారు సాయంత్రం జ్యోతిర్లింగార్చన, నీరాజన మంత్ర పుష్పాలు దర్బారు సేవ ఎంతో వైభవంగా నిర్వహించారు. సుమారు 900 మంది భక్త దంపతులు అభిషేకాలు లక్షపత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరులను దర్శించుకోవడానికి స్థానిక భక్తులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పూజల ఏర్పాట్లను హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు వినుకొండ రంగారావు కార్యదర్శి బొలిశెట్టి విశ్వేశ్వర రావు కోశాధికారి పూతినీడి రంగారావు ఉపాధ్యక్షులు కొండేటి ప్రసాద్ పర్యవేక్షణలో కమిటీ సభ్యులు పర్యవేక్షించారు దేవస్థానం కమిటీ చైర్మన్ రేకపల్లి శ్రీనివాసరావు కమిటీ సభ్యులు ఆలయ ఈవో గుబ్బల రామ పెద్దింటి రావు సహకరించగా బ్రహ్మశ్రీ గరిమెళ్ళ సుబ్రమణ్యం కౌతరపు భీమేశ్వరరావు కౌతరపు బాబి తదితర పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కొట్టి భాస్కరరావు కొల్లు వెంకట్రావు దుప్పనపూడి గజేంద్ర యర్రంశెట్టి సతీష్ దుప్పనపూడి బుజ్జి బాలం పురుషోత్తం మల్లాడి విష్ణు కొట్టి రామం చెల్లబోయిన వెంకటేశ్వరరావు చెల్లబోయిన శ్రీనివాసరావు గుణ్ణం శంకర్రావు లంకలపల్లి గంటయ్య నాయుడు గంధం సూర్యచంద్రరావు ఇళ్ల బుజ్జి మీసాల సత్యనారాయణ తదితర సభ్యులు మహిళా భక్తులు పాల్గొని భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



క్రిష్టిపాడు సర్పంచ్ బరిలో జనసేన పార్టీ కుందవరం చైతన్య

సోమవారం అట్టహాసంగా నామినేషన్ల చేశారు

గ్రామంలోని ప్రతి వీధి సమస్యపై అవగాహన..

ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలుగా గుర్తింపు



ఆళ్లగడ్డ : క్రిష్టిపాడు:నవంబర్=16 ప్రజాజ్యోతి క్రిష్టిపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ నాయకురాలు కుందవరం చైతన్య నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామంలోని ప్రతి ప్రాంతం, ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిన వ్యక్తిగా ఆమేకు స్థానికంగా గుర్తింపు ఉంది. గ్రామంలో ఎక్కడ రోడ్డు సమస్య ఉంది? ఏ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది? ఏ కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి? ఎక్కడ వీధిలైట్లు పనిచేయడం లేదు? ఏ ప్రాంతంలో విద్యుత్ లీకేజీ సమస్య ఉంది? ఎక్కడ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది? అనే అంశాలపై కుందవరం చైతన్య కు స్పష్టమైన అవగాహన ఉందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్లడం కాకుండా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలనే ఆలోచనతో భార్య భర్త లు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.క్రిష్టిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని కాలనీలకు సమాన ప్రాధాన్యత కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధిలైట్లు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడమే తన లక్ష్యంగా ముందుకు సాగాలని భావిస్తున్నట్లు సమాచారం.గ్రామంలోని ప్రతి వీధి సమస్యపై అవగాహన ఉన్న నాయకురాలుగా గుర్తింపు పొందిన చైతన్య సర్పంచ్‌గా అవకాశం వస్తే సిరివెళ్ల అభివృద్ధికి ఎలాంటి మార్పులు తీసుకొస్తారో వేచి చూడాలి!

ఎంపీటీసీ ల ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని ఆహ్వానించిన పామిడి ఎంపీటీసీలు



ప్రజా జ్యోతి ఫ్రెష్. లాగినేని గోపాల్ ఇటీవల ఎంపీటీసీ ఎన్నికల్లో మన కూటమి అభ్యర్థులు గెలుపొందడం అందరికీ తెలిసిందే ఈ సందర్భంగా పామిడి మండలం నుండి గెలుపొందిన 14మంది ఎంపీటీసీలు ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ని మరియు ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ . గుమ్మనూరు నారాయణ స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 19వ తారీఖున జరగబోయే ఎంపీటీసీ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది... ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు....

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.... జి. లలిత గారు.



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ. రిపోర్టర్. (రాఘవేంద్ర)భారీ జన సమీకరణతో కుంకునూరు గ్రామపంచాయతీ టిడిపి సర్పంచ్ అభ్యర్థి జీ. లలిత గారు మరియు టిడిపి నాయకులు బలపరిచిన 12 మంది వార్డ్ మెంబర్లు కలిసి

నామినేషన్ వేయడానికి తరలి వెళ్లారు.

కూటమి బలపరిచిన దేవనకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జి. లలిత గారు. సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి,వివిధ దేవాలయాలకు తిరుగుతూ అనంతరం నామినేషన్ కేంద్రానికి చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి. లక్ష్మణ గారు. ఈ.రాజగోపాల్ గౌడ్. ఎంపీటీసీ జె. శివశంకర్. =. రామప్ప రెడ్డి. మాజీ సర్పంచ్. ఖ. ఆంజనేయ. నాయకులు. కార్యకర్తలు. ప్రజలు. శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని జి. లలిత గారు.తెలిపారు. తనపై నమ్మకంతో మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి విజయాన్ని అందించాలని గ్రామ ప్రజలను కోరారు.

గుంతకల్లు రైల్వేస్టేషన్లో చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన సదస్సు



గుంతకల్లు నవంబర్ 16 (ప్రజా జ్యోతి): జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి ఆదేశాల మేరకు చైల్డ్ రైట్స్ వీక్ లొ భాగంగా గుంతకల్లు రైల్వే స్టేషన్ లో చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. బాల్యవివాహల పై మరియు మిస్సింగ్ చైల్డ్, చైల్డ్ లేబర్, రన్ అవే చైల్డ్, చైల్డ్ అబ్యూస్ అనే అంశాల పై ప్రయాణికులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జాతీయ దత్తత మాసోత్సవం 2026 గురించి వివరించడం జరిగింది. అవగాహన కల్పించిన వారిలో ముఖ్య చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వై జర్స్ ఎం.కె.పుష్పలత, కె.వి.సరోజ, వీరితో పాటు చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ చిన్న బాబు, మౌనిక, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి నాయకుడు. బోయ బబ్లూని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు



వైఎస్సార్‌సీపీ పామిడి పట్టణ 6, వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకుడు, బోయ బబ్లు, కి హార్ట్ ప్రాబ్లమ్ వలన, హాస్పిటల్ కి వెళ్లి తిరిగి వచ్చినా బబ్లూను, పరామర్శించిన, గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, వెంకటరామ్ రెడ్డి అన్న అనంతపురం జిల్లా వైఎస్ ఆర్సిపి,ఆర్గనైజేషన్ సెక్రెటరీ, చెన్న కేశవరెడ్డి అన్నగారు, ఈ కార్య క్రమంలో,పామిడి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ బుల్లో వెంకటరామిరెడ్డి ,జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పామిడి సూరి వాల్మీకి, పట్టణ ఉపాధ్యక్షులు, తుల్లా భాయ్, పామిడి పట్టణ ప్రధాన కార్యదర్శి లూ మండల సుధాకర, బాలకృష్ణ, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మీసాలు రామచంద్ర,శివ యాదవ్, కొండూరు రమేష్,కాజా, షాషావలి, ఇర్ఫాన్, వెంకటేష్,బాలు, జిలాన్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

టేకూరుపేట పంచాయతీ బరిలో యువతరం.. సర్పంచ్ అభ్యర్థిగా 22 ఏళ్ల నగిరి శివసాహితీ నామినేషన్



పోరుమామిళ్ల నవంబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో యువతరం అడుగుపెట్టింది. భారీ ర్యాలీతో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాల సమర్పణ తండ్రి భైరవ ప్రసాద్ అడుగుజాడల్లో ప్రజాసేవకు సిద్ధమైన యువతి మౌలిక వసతులు కల్పన, యువతకు ఉపాధి అవకాశాలే తన ప్రధాన అజెండా అని వెల్లడి చిన్న వయసులోనే ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో 22 ఏళ్ల యువతి నగిరి శివసాహితీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ కుమార్తె అయిన శివసాహితీకి పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించడంతో టేకూరుపేట రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సోమవారం ఉదయం స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ పెద్దలతో కలిసి శివసాహితీ భారీ ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ జెండాలు, నినాదాలతో టేకూరుపేట వీధులు కోలాహలంగా మారాయి. అనంతరం తన తల్లితో కలిసి వెళ్లిన ఆమె, ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పార్టీ శ్రేణులు ఆమెకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. తండ్రి స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి..నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నగిరి శివసాహితీ మీడియాతో మాట్లాడారు. తాను రాజకీయాల్లోకి రావడానికి తన తండ్రి భైరవ ప్రసాదే ప్రధాన స్ఫూర్తి అని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, టేకూరుపేట గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బరిలోకి దిగినట్లు వివరించారు. గ్రామాభివృద్ధిపై స్పష్టమైన విజన్ తన భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ శివసాహితీ కీలక వ్యాఖ్యలు చేశారు. “చదువుకున్న యువత రాజకీయాల్లోకి వస్తేనే గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. నన్ను ఆదరించి గెలిపిస్తే టేకూరుపేటను అన్ని రంగాల్లో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాను. గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, స్థానిక యువతకు మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నా వంతు కృషి చేస్తాను” అని ఆమె స్పష్టం చేశారు. ఉన్నత విద్యావంతురాలైన యువతి బరిలో నిలవడంతో టేకూరుపేట ఓటర్లలో, ముఖ్యంగా యువతలో మరియు మహిళల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టీడీపీ నేతలు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దోమతెరల పంపిణీ



బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి నవంబర్ 16 మండలంలోని పలు విద్యార్థి వసతి గృహాల లో సోమవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో దోమతెరలను పంపిణీ చేయడం జరిగింది.మండల కేంద్రంలోని గోవిందమాంబ బాలికల వసతి గృహంలో అలాగే ఎస్సీ-1, ఎస్సీ-2,కేంద్రీయ సమీకృత బాలుర వసతి గృహాలలో మరియు తోట్లపల్లె సమీపంలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు దోమతెరలను పంపిణీ చేశారు. అలాగే మద్దిరెడ్డిపల్లె సమీపంలోని కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థులకు కూడా దోమతెరలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దోమల వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమతెరలను తప్పనిసరిగా వాడాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మాధవ, వెంకటరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రమణ, సీహెచ్ఓ భార్గవి, ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ జోష్ణ, ఏఎన్ఎంలు నవరత్నమ్మ, ఆశా వర్కర్లు భారతి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అధికారిక ప్రకటన ప్రచురించిన ఎండీవో ఏ రాజు,మండల పరిషత్ అధికారులు.



ఆలమూరు, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):ఆలమూరు మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో ఫేజ్-2 కింద నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు మండల పరిషత్ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఎన్నికల నోటిఫికేషన్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రచురించారు. ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు అవసరమైన సమాచారాన్ని ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో ఈ ప్రకటనను విడుదల చేశారు. ఈ ప్రకటన ప్రచురణ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి (ఎండీవో) ఏ. రాజు, ఏవో ఎం.వి.ఎం. ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ కే. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ కే. సతీష్ మోహన్, టైపిస్ట్ వల్లీ పాల్గొన్నారు.

అంధులకు అండగా బిసి రాజారెడ్డి ఔదార్యం

హైదరాబాద్ లోని దేవనార్ అంధుల ఉచిత పాఠశాలకు 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యం వితరణ

కీ.శే. బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం

5 ఏళ్లుగా అనాధ ఆశ్రమాలు, అంధుల పాఠశాలకు బియ్యం ప్యాకెట్ల అందజేత



నంద్యాల:నవంబర్=16 ప్రజాజ్యోతి ఈ ఏడాది రూ.9 లక్షలు విలువచేసే 50 కేజీలు గల 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యం అందజేసిన బిసి రాజారెడ్డి హైదరాబాద్ లోని దేవనార్ అంధుల ఉచిత పాఠశాలకు 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యం అందజేసి బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అందులకు అండగా నిలిచారు. తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం బిసి రాజారెడ్డి గత 5 సంవత్సరములుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ అనాధ ఆశ్రమాలకు బియ్యం ప్యాకెట్లు పంపిస్తూ రావడం జరిగింది. అందులో భాగంగా 6వ సంవత్సరం సోమవారం హైదరాబాదులో ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ పద్మశ్రీ సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న దేవనార్ అంధుల ఉచిత పాఠశాలకు 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యం లారీ ద్వారా పంపడం జరిగింది. రూ. 9 లక్షలు విలువచేసే 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యం పంపించి అంధులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... పద్మశ్రీ డాక్టర్ ఏ.సాయిబాబా గౌడ్ గారు 33 ఏళ్ల క్రితం దేవనార్ అంధుల ఉచిత పాఠశాలను స్థాపించారన్నారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పూర్తిస్థాయి అంధులను చేరదీసి వారికి 1వ తరగతి నుండి డిగ్రీ వరకు ఉచిత విద్యాబోధన చేస్తుండడం ఎంతో అభినందనీయం అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 500 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యాబోధన కొనసాగిస్తున్నారని, వారి అవసరాలకు అనుగుణంగా సైన్స్ లేబొరేటరీ, కంప్యూటర్ విద్య బోధిస్తున్నారన్నారు. కార్పొరేట్ స్థాయిలో వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తుండడం, వసతి కల్పించడం అభినందనీయం అన్నారు. ఈ పాఠశాలలో చదివిన 87 మంది అంధులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి వివిధ ప్రాంతాల్లో పనిచేస్తుండడం గర్వకారణం అన్నారు. తాను స్వయంగా ఈ పాఠశాలను సందర్శించాక వారికి ఉపయోగపడే మంచి పని చేయాలనే సదుద్దేశంతో గత సంవత్సరం కూడా ఈ పాఠశాలకు 10 టన్నుల పాత బియ్యం అందజేసినట్లు తెలిపారు. అలాగే ఈ ఏడాది కూడా మరోసారి 200 ప్యాకెట్ల నంద్యాల సోనామసూరి పాత బియ్యం పంపించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో బిసి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

ఆమదాలవలస మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కూన ప్రమీల

- రాజకీయ అనుభవమే అర్హతగా.. కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి..
- కోటిపల్లి ఎంపీటీసీ నుండి పొందూరు ఎంపీపీ వరకు..11 ఏళ్ల ప్రజాప్రతినిధిగా అనుభవం
- మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసిన ప్రమీల
- గెలుపొందితే పట్టణ అభివృద్ధికి మరింత ఊతం







ఆమదాలవలస,,ప్రజాజ్యోతి న్యూస్:ఆమదాలవలస మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ఎంపికపై కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు టీడీపీ అధిష్టానం తెరదించింది. కూటమి తరపున చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీఏసీ చైర్మన్ కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల పేరును ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం ఆమె ఆమదాలవలస మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కూటమి నాయకులు , కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు.

పదకొండేళ్లపాటు ఎంపీపీగా సేవలు

కూన ప్రమీలకు స్థానిక రాజకీయాల్లో విశేషమైన అనుభవం ఉంది. 2001లో కోటిపల్లి ఎంపీటీసీ సభ్యురాలిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆమె.. 2001 నుంచి 2012 వరకు పొందూరు మండల పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) బాధ్యతలు నిర్వహించారు. సుమారు పదకొండేళ్లపాటు ఎంపీపీగా కొనసాగిన ఆమె మండల స్థాయిలో ప్రజాప్రతినిధిగా తనదైన గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, స్థానిక సంస్థల పాలనపై అవగాహనతో పాటు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాయకురాలిగా గుర్తింపు పొందారు.

పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఆమదాలవలస మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం పై ప్రత్యేక దృష్టి వహిస్తానని ఈ సందర్భంగా కూన ప్రమీల పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై కూటమి ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందని , ఎన్నికల్లో.గెలుపొందితే ప్రభుత్వ సహకారంతో అన్ని వార్డులను మరింత అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. గతంలో మండల పరిషత్ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవంతో పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు చేపడతానని , మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

కూటమి ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి అవకాశం!

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వ అభ్యర్థిగా కూన ప్రమీల ఎన్నికల బరిలో నిలవడంతో స్థానికంగా పలువురు ఆసక్తికర అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఎన్నికల్లో విజయం సాధిస్తే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆమదాలవలస మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవ, ప్రభుత్వ సహకారం తోడైతే పట్టణంలో పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటు కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు మార్గం సుగమమవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజల చిరకాల సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

బాపట్ల మున్సిపల్ బరిలో ఇస్కా సునీల్. కూటమి తరపున నామినేషన్

మంత్రులు, ఎమ్మెల్యే సమక్షంలో నామినేషన్ దాఖలు. గెలుపే లక్ష్యంగా కూటమి అడుగులు



బాపట్ల నవంబర్ 16 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల సమరంలో కూటమి చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ నామినేషన్ దాఖలు చేయడంతో పట్టణ రాజకీయాల్లో ఎన్నికల వేడి మొదలైంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా ఆయన మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాష్ట్ర మంత్రులు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం కూటమి శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, కూటమి ఐక్యతతో బాపట్ల మున్సిపాలిటీలో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని, ఇస్కా సునీల్ నాయకత్వంలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బాపట్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమష్టి కృషి అవసరమని అన్నారు. చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి కూటమి శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ఇస్కా సునీల్‌ను కూటమి చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు. ప్రజల సమస్యలపై అవగాహనతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు అభ్యర్థులకు అండగా నిలిచి ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని కోరారు.కాగా, నామినేషన్ కార్యక్రమానికి ముందు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. చైర్మన్ అభ్యర్థితో పాటు పలు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల దినోత్సవ వేడుకల్లో!..డాక్టం పృథ్వీరాజ్ కి,బెస్టు పెర్ఫార్మెన్స్ అవార్డు!..

ప్రశంసా పత్రం!..

వరరామచంద్రాపురం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి ప్రతినిధి) ప్రజల పట్ల అభిమానం, డ్యూటీ పట్ల అంకిత భావం, ఏజెన్సీ ప్రాంతం గ్రామాల్లో వైద్య సేవల పై కమిట్మెంట్, తనకున్న ఫ్యాషన్, కి నేడు బాలల దినోత్సవ కార్యక్రమం ఏ. ఎస్. డి.ఎస్, సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమీషన్ చైర్మన్, వేటుకూరి సూర్యనారాయణ రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సబ్యులు, ఏ.ఎస్. డి.ఎస్, సంస్థ చైర్మన్, ఉండవల్లి గాంధీబాబు,ముఖ్య అధితులుగా హాజరై, ఏ. ఎస్.డి. ఎస్,సంస్థ పర్యావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమీషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, చేతుల వారి చేతులమీదుగా బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు, ప్రశంసా పత్రం, డాక్టర్ పృథ్వీరాజ్ కి, వందలాది మంది బాలలు, అధికారులు, సమక్షంలో హర్ష ద్వానాల మధ్య అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వీరాజ్, ప్రజాజ్యోతి ప్రతినిధి, కొద్దిసేపు మాట్లాడారు.

1)ప్రశ్న:- మీరు వరరామచంద్రాపురం, పి.హెచ్.సి,కి డాక్టర్ గా వచ్చి సుమారు 4-5 నెలలు పూర్తి కావస్తుంది ఏజెన్సీ ప్రాంతంలో ఏలా ఉంది?

జవాబు:(డాక్టర్ పృథ్వీ రాజ్) పనిచేయాలనే తపనకు సరిపోయే పనిఇక్కడ ఉంది.ఏజెన్సీ ప్రాంతంలో మెడికల్ క్యాంపులు చేస్తుంటే టైం తెలియడం లేదు. అందరూ పేదప్రజలు ఎక్కువగా క్రు గ్రామాల్లో నివసిస్తున్నారు. వ్యాధులు ఎక్కువే,ం క్తహీనత కూడా ఉంది. ప్రజలకు వైద్య సేవలతో పాటు, మంచి ఆహారంపై, భోజనం పై, మంచి విషయాలు వివరిస్తూ ఉంటాం

2 ప్రశ్న):ఏజెన్సీ గ్రామాల్లో "మలేరియా" మహమ్మారి, ఎక్కువగా ఉన్న సమయంలో ఏలా ఎదుర్కొన్నారు?

జవాబు(డాక్టర్ పృథ్వీ రాజ్,) మంచి ప్రశ్న మా స్టాఫ్ (సిబ్బంది) అంతా వైద్య సేవలతో పాటు, పరిసరాల శుభ్రతపై దృష్టి పెట్టి, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటాం. ఫాగింగ్ చేస్తాం. ప్రతీ ఇంటినీ పర్యవేక్షణ చేస్తాం. రక్తనమూనాలు సేకరించి ఇంట్రస్ట్ గా టెస్టులు నిర్వహించి 3 రోజులు వైద్యసేవలు



అందిస్తాం. దగ్గరుండి మందులు, వెయిస్తాం. మా సిబ్బంది దగ్గరుండి చూసుకుంటారు. వారి సహాకారంతో అంతా అనుకున్నట్లే జరిగిపోతుంది.

3)ప్రశ్న ఇంత తక్కువ సమయంలో ఏజెన్సీ ప్రాంతంలో మంచి పేరు ప్రతిష్టలు సాధించారు. సీజనల్ వ్యాధుల పై మంచి అవగాహనతో ఉన్నారు. మీ సంకల్పానికి తగిన గుర్తింపు వచ్చిందని భావిస్తున్నారా?

జవాబు(డాక్టర్ పృథ్వీ రాజ్) అలాఏమీలేదు నాపనినేను చేస్తున్నాను, నాతోటి వైద్యుల సహాకారం, కోఆప్షన్ ఏజెన్సీలో పేదలకు సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని నమ్ముతున్నాను. మారు మూల ప్రాంతానికి వచ్చిన మొదటి రోజే ఇష్టంగా వచ్చాను. నామొదటి ప్రాధాన్యత గిరిజన, గిరిజనేతర పేద ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నాను. 100%చేస్తాను.

4)ప్రశ్న: జీగిగుప్ప, రేఖపల్లి, రెండు పి.హెచ్.సి,లో విధులు నిర్వహిస్తున్నారు. కష్టంగా లేదా? ఇబ్బంది అని ఫీలైన సందర్భాలు ఉన్నాయా?

జవాబు (డాక్టర్ పృథ్వీరాజ్) అసలు లేదు. వచ్చిందే సేవచేయ డానికి కష్టం ఎందుకు? చదివి చదువు ఓర్పు నేర్పింది. పెంచిన తల్లిదండ్రుల పెంపకం సంస్కారం నేర్పింది. సేవ చేయాలనే సంకల్పం నారక్తంలో ఉంది.ఎంత కష్టమైనా వైద్యసేవల్లో తగ్గే ప్రశక్తి లేదు.

5ప్రశ్న: ప్రస్తుతం జ్వరాలు తీవ్రత ఎక్కువగా ఉంది. మెడికల్ క్యాంపులు ద్వారా వైద్యసేవలు అందిస్తున్నారా?

జవాబు:(డాక్టర్ పృథ్వీరాజ్) చేస్తున్నాం దారిదాపు ప్రతీ



పంచాయతీలో నిత్యం వైద్య సేవలు అందిస్తాం. మాస హాద్యోగులు, డోర్ "టూ"డోర్, పోగ్రామ్ చేస్తున్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటుకి సన్నద్ధమౌతాం.

6)ప్రశ్న: మీరువిధుల్లో జాయిన్ అయిన తర్వాత ఏజెన్సీలో ఇబ్బందులు పడ్డ సందర్భం ఏమైనా ఉందా?

జవాబు(డాక్టర్ పృథ్వీరాజ్) నేను విధుల్లో చేరిన రెండవ రోజు నుండే ఉమ్మడి వరం, గ్రామంలో విష జ్వరాలు, వచ్చాయి. కొత్తయినా ప్రజల కోసం 24 గంటలు వైద్య సేవలు అందించాం. ధోమ తెరలు పంపిణీ చేశాం. నివారణ చర్యలు చేపట్టాం. రేఖపల్లి, మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో సేవలందించాం.సెక్స్స్,అయ్యాం.

7ప్రశ్న:ఏజెన్సీ ఏలా ఉంది. జీగిగుప్ప, పరిధిలో ఓపీ ఏలా ఉంది?

జవాబు(డాక్టర్ పృథ్వీరాజ్)ఏజెన్సీలో వైద్య సేవలుచేయడం అదృష్టంగా భావిస్తున్నా. ఆప్యాయంగా పలకరిస్తారు. నిజాయితీగా ఉంటారు. అభిమానానికి, గౌరవానికి కొదవలేదు. ఇలాంటి ప్రాంతంలో చేయడం ఓ తీపి జ్ఞాపకం.

8ప్రశ్న:ప్రస్తుతం ఓపీ ఏలా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ధోమ తెరలు పంపిణీ చేస్తున్నారా? కత్తునూరు ప్రజల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారా? రోడ్డు సౌకర్యం లేని గ్రామం ఏలా వైద్య సేవలు చేస్తున్నారు?

జవాబు(డాక్టర్ పృథ్వీరాజ్) అప్పుడప్పుడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తాం. ఆశగా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం,లు, హెల్త్ సూపర్ వైజర్లు నిత్యం అందుబాటులో ఉంటారు. అవసరమైతే మేం కూడా వెళ్లి సేవలందిస్తాం.

నామినేషన్లలో టీడీపీ జోరు.. వైసీపీకి రెండో రోజూ నిరాశే!

గాలివీడు -ప్రజాజ్యోతి (నవంబర్ 16). అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. రెండు రోజుల నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు మొత్తం 140 నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో సర్పంచ్ స్థానాలకు 33 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 107 నామినేషన్లు టీడీపీ అభ్యర్థులు దాఖలు చేశారు.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు రోజులు గడిచినా ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. దీంతో వైసీపీ ఇంకా నామినేషన్ల ఖాతా తెరవలేదు. రేపు నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో వైసీపీ అభ్యర్థులు ముందడుగు వేసి నామినేషన్లు వేస్తారా? లేక దూరంగా ఉంటారా? అన్నది ఆసక్తికరంగా మారింది. చివరి రోజు నామినేషన్ల ప్రక్రియ ఎలా సాగుతుందో వేచి చూడాలి.

పార్టీకి తన ఊపిరిగా సేవ చేసిన నాయకుడు ఉలిగయ్య ..... తెలుగు యూత్ ఆది బసవరాజ్ గౌడ



కౌతాళం సవంబర్ 16 ప్రజా జ్యోతి
కౌతాళం :- నిరంతరం పార్టీకే సేవ చేసిన నాయకుడు జడ్పిటిసి మెంబర్ ఉలిగయ్య అని, జిల్లా పరిషత్ చైర్మన్ ఇవ్వాలని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ఆధ్వర్యంలో వల్లూరు వీర శైవ సంఘం మరియు తెలుగు యూత్ ఆది బసవరాజ్ గౌడ, మారేశా, మూకన్నా, నరసన్న, సురేష్, వడ్డే సిద్ధ, గురుస్వామి, మేటి మహేష్, బసవ గౌడ తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు తెలుగు దేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి తెలుగుదేశం పార్టీలో చురుకుగా పని చేసిన వ్యక్తి ఉలిగయ్య అని అన్నారు. పార్టీకి తన ఊపిరిగా సేవ చేసిన నాయకుడు ఉలిగయ్య అని అన్నారు. పార్టీ కోసం 40 ఏళ్లుగా నిరంతరం కృషి చేసిన నాయకుడు ఉలిగయ్య అని గుర్తు చేశారు.ఇలాంటి వ్యక్తికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి లోకేష్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి మెంబర్ ఉలిగయ్య ను గుర్తించి చైర్మన్ పదవి కట్ట బెట్టాలని అన్నారు. ఈ రోజు మండల మొత్తం ప్రజలు ఏకతాటు పై నిలబడి 22 ఎంపీటీసీలు గాను 20 ఎంపీటీసీలు మరియు జడ్పిటిసి 9,102 ఓట్లు మెజార్టీతో ఉలిగయ్య ప్రజలు గెలిపించారని అన్నారు.అధిష్టానం సరైన నిర్ణయం తీసుకొని జెడ్పిటిసి మెంబర్ ఉలిగయ్య కు జిల్లా పరిషత్ చైర్మన్ బహుమతిగా ఇవ్వాలని చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్ నాయుడుకు ప్రాధాయపడుతున్నానని వీర శైవ సంఘం మరియు తెలుగు యూత్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థి ప్రచారానికి శ్రీకారం!

:-ప్రత్యేక పూజలు అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మాటపతి శివమ్మ







కౌతాళం, నవంబర్ 16 ప్రజా జ్యోతి కౌతాళం మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థిగా బుజ్జిస్వామి సతీమణి మాటపతి శివమ్మ సోమవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా త్రియాంబకేశ్వర ఆలయంలో, అనంతరం జగద్గురు ఖాదర్ లింగ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,దేశాయ్ ప్రహ్లాద ఆచారి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు.గ్రామ ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అభ్యర్థి తరఫున నాయకులు పేర్కొన్నారు.

ఎనుముల దొడ్డి వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా లక్ష్మీ కాంత నామినేషన్ దాఖలు





కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 16,2026 (ప్రజా జ్యోతి న్యూస్.) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎనుముల దొడ్డి సర్పంచ్ అభ్యర్థిగా లక్ష్మీ కాంత సోమవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఊరంతా ఫ్యాన్ గుర్తు నినాదాలతో మార్మోగింది. సర్పంచ్ అభ్యర్థి.లక్ష్మీకాంత కు మహిళలు హారతులు పట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికి,బైక్ ర్యాలీలతో సందడి చేస్తూ భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటేనే

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం - సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ కాంత.

అభివృద్ధి,సంక్షేమం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరియు ఆశయాలను,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని అన్నారు.గ్రామ అభివృద్ధే ధ్యేయంగా లక్ష్మీకాంత ఎనుముల దొడ్డి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అభివృద్ధి ప్రణాళికలో భాగంగా1.ప్రతి ఇంటికి తాగునీరు,గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి,ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తాం. 2. రోడ్లు,డ్రైనేజీ అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు,పక్కా డ్రైనేజీ నిర్మాణం.3.విద్య,వైద్యం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి,గ్రామంలో మెరుగైన వైద్య సౌకర్యాలు.4.సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు,ఇళ్ల పట్టాలు,ప్రభుత్వ పథకాలు అందేలా కృషి.5.యువత,మహిళా సాధికారత యువతకు ఉపాధి అవకాశాలు,మహిళలకు భద్రత,స్వయం సహాయక సంఘాలకు అండగా ఉంటూ ఎనుముల దొడ్డిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం.ముఖ్యంగా తలారి రంగయ్య నాయకత్వంలో,వైసీపీ అండతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని లక్ష్మీ కాంత వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు కూడా కాంత గారికి పూర్తి మద్దతు తెలుపుతూ అఖండ మెజారిటీతో గెలిపిస్తామని నినాదాలతో పేర్కొన్నారు.

గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యం..

-- గజ్జనపూడి కూటమి సర్పంచ్ అభ్యర్థి దాకారపు సత్య కృష్ణ



కాకినాడ జిల్లా సవంబర్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు, మండలంలోని గజ్జనపూడి గ్రామ పంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా దాకారపు సత్య కృష్ణ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు.అనంతరం సత్య కృష్ణ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన మౌలిక వసతులైన స్వచ్ఛమైన త్రాగునీరు, అంతర్గత సిసి రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు. ప్రజలందరూ తనను ఆశీర్వదించి, రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కూరగాయల పంటల సమగ్ర యాజమాన్యంపై రైతులకు శిక్షణ- డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



పెద్ద కడుబూరు, నవంబర్ 16(ప్రజా జ్యోతి): నెమలికల్, రంగాపురం గ్రామాల్లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల పంటల సమగ్ర యాజమాన్యంపై రైతులకు శిక్షణ నిర్వహించారు. బెండ, ఉల్లి, మిరప పంటల్లో తామర పురుగు నివారణకు పసుపు, నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని, వేపనూనె, స్పినోటోరమ్ పిచికారీ చేయాలని సూచించారు. చలి, బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు అవసరమైన పోషకాలు అందించాలని, మిరపలో కాయ, కాండం కుళ్ళు నివారణకు ట్రైకోడెర్మా విరిడీ, సూడోమోనాస్ వినియోగించాలని వివరించారు. ఈ సందర్భంగా బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి రైతులకు పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెద్దకడబూరు ఉద్యాన శాఖ అధికారి అపర్ణ, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణతోనే బంగారు భవిష్యత్తు!..

రేఖపల్లిలో ఏఎస్‌డీఎస్ ఆధ్వర్యంలో ఘనంగాబాలల దినోత్సవ వేడుకలు!..

నాలుగు మండలాల విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న వైనం!..

ప్రతి భావంతులకు ప్రశంసా పత్రాలు,మెమెంటోల ప్రదానం!..







వరరామచంద్రాపురం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి ప్రతినిధి) బాలల హక్కుల పరిరక్షణ, విద్యా వికాసం, సాంస్కృతిక ప్రతిభకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా రేఖపల్లిలో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక రేఖపల్లి ఏఎస్ డీఎస్ కార్యాలయ ఆవరణలో ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. నాలుగు మండలాలకు చెందిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొని బాలల దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పాటలతో పాటుదేశభక్తి గీతాలు, జానపద పాటలకు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు తమలోని కళాత్మక ప్రతిభను వేదికపై ప్రదర్శిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. చిన్నారుల ఉత్సాహభరితమైన నృత్యాలు, కళా ప్రదర్శనలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. ప్రతి భావంతులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు మండలాల పరిధిలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందజేశారు. విద్యతో పాటు క్రీడలు, సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు.

వైద్య ఆరోగ్యశాఖ వైద్యులకు

అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన పలువురిని గుర్తించి సత్కరించారు. ఉత్తమ వైద్యుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉత్తమ ఐసీడీఎస్ సిబ్బంది, ఉత్తమ విద్యార్థులతో పాటు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు సమాజానికి సేవలందిస్తున్న ఉద్యోగులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

గిరిజన విద్యార్థుల ప్రతిభ అభినందనీయం!..
వేటుకూరి సూర్యనారాయణరాజు!..

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు చెందిన చిన్నారులు తమసంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యాపరమైన అంశాల్లోనూ ప్రతిభను ప్రదర్శించడం ఎంతో సంతోషకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు తమలోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, రక్షణ, సమాన అవకాశాలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

బాలల హక్కుల పరిరక్షణకు సమష్టి కృషి!..
ఉండవల్లి గాంధీబాబు!..

ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ వి. గాంధీబాబు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బాలల వారోత్సవాలను నిర్వహిస్తూ చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బాలలు వికసించే పువ్వులని,వారి హక్కులకు ఎలాంటి భంగం కలగకుండాచూడటంప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా, వారికి విద్య, ఆరోగ్యం, రక్షణ, అభివృద్ధికి సంబంధించిన అవకాశాలు అందేలా అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సంస్థ పనిచేస్తుందని వివరించారు. బాలల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు,సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు వెంకట పద్మలత,డాక్టర్ పి.నాగ, మానస, ఏపీఎస్సీటీసీఆర్ సభ్యులు ఎం. సూర్యనారాయణ,చల్ల మధుసూదన్ రావు,మండల తహసీల్దార్ సరస్వతి, ఎస్ఐ సాదిక్, లక్కవరం ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దలీఫ్, ఐసీడీఎస్ సీడీపీఓ మల్లిక, కే.ఆర్.పురం, సూపర్‌వైజర్ నయోమీ రాణి తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆమదాలవలస అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం కల్పించాలి

– కాంగ్రెస్ పార్టీ తరుపున చైర్‌పర్సన్ అభ్యర్థిగా లక్కినేని కళ్యాణి నామినేషన్..

– అధికారిక బీ–ఫారం అందజేసిన జిల్లా అధ్యక్షులు సనపల అన్నాజీరావు







ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ : ఆమదాలవలస మున్సిపాలిటీ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ కూడా తన అభ్యర్థిని నిలిపింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లక్కినేని కళ్యాణి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు సనపల అన్నాజీరావు , జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బొడ్డేపల్లి రవికుమార్ ఆమెకు అధికారిక బీ–ఫారం అందజేసి పార్టీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.

ఎనిమిదేళ్లుగా ఎన్నికలకు దూరం..
అభివృద్ధికి ఆటంకం

నామినేషన్ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడిన జిల్లా అధ్యక్షులు సనపల అన్నాజీరావు ఆమదాలవలస మున్సిపాలిటీ అభివృద్ధిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. గత ఎనిమిదేళ్లుగా మున్సిపాలిటీలో ఎన్నికలు జరగకపోవడంతో స్థానిక పాలనకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజలకు నేరుగా జవాబుదారీగా ఉండే పాలన అందాలంటే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగడం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ హయాంలో అభివృద్ధికి కృషి

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బొడ్డేపల్లి సత్యవతి నాయకత్వంలో ఆమదాలవలస మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా కృషి చేసిందని అన్నాజీరావు గుర్తుచేశారు. పట్టణ అభివృద్ధి, ప్రజల అవసరాలు, స్థానిక సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పాలనలో ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు.

మరో అవకాశం కల్పిస్తే అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం

ఆమదాలవలస మున్సిపాలిటీకి మరోసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తే పట్టణ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కట్టుబడి పనిచేస్తామని సనపల అన్నాజీరావు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ ప్రగతికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి నక్కినేని కళ్యాణికి ప్రజలు మద్దతు తెలిపి విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యక్తిత్వ వికాసంతోనే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి!

ఇంపాక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

ఎటపాక, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకున్నప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఇంపాక్ట్ ప్రతినిధి సునీత అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసంతో అధిగమించేందుకు చిన్నతనం నుంచే విలువలు, నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. ఎటపాక మండలం తోటపల్లిలోని శ్రీ ఆదిత్య పాఠశాలలో సోమవారం డైరెక్టర్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ వెంకట రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇంపాక్ట్ సంస్థ సౌజన్యంతో వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు వెంకట్, సునీత మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం వనరుల ప్రతినిధి వివిధ నాటికల ద్వారా వ్యక్తిత్వ



వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేందుకు అనుసరించాల్సిన చదువుకునే పద్ధతులు, ప్రణాళికాబద్ధమైన సాధనపై సూచనలు అందించారు. విద్యార్థినులకు వ్యక్తిగత భద్రత, ఇతరులతో గౌరవప్రదంగా మెలగాల్సిన విధానాలపై ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల మున్సిపల్ పోరులో కొత్త మలుపు.

స్వతంత్ర చైర్మన్ అభ్యర్థిగా ప్యార్లీ సునీల్ కుమార్

అన్నం సతీష్ ప్రభాకర్ ప్యానల్‌తో ఎన్నికల సమరంలోకి.

ప్రచార రథంతో పట్టణంలో రాజకీయ సందడి



బాపట్ల నవంబర్ 16 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల పోరు రోజురోజుకూ ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొన్న తరుణంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్యానల్ నుంచి ప్యార్లీ సునీల్ కుమార్ స్వతంత్ర చైర్మన్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ఈ మేరకు ఆయన నామినేషన్ దాఖలు చేయడంతో మున్సిపల్ రాజకీయాల్లో మరో కొత్త సమీకరణం తెరపైకి వచ్చింది.ఎన్నికల బరిలో తన ఉనికిని చాటుకునే దిశగా అన్నం సతీష్ ప్రభాకర్ తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రచార రథంపై పట్టణంలో పర్యటిస్తూ ప్రజలకు అభివాదాలు చేస్తూ ముందుకు సాగారు. రథంపై నాయకులు కార్యకర్తల సందడి, అనుచరుల ఉత్సాహం ఎన్నికల వాతావరణానికి మరింత ఊపునిచ్చాయి. సాధారణంగా ప్రధాన పార్టీల చుట్టూ తిరిగే మున్సిపల్ ఎన్నికల చర్చలో స్వతంత్ర అభ్యర్థిగా ప్యార్లీ సునీల్ కుమార్ రంగప్రవేశం చేయడం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. అన్నం సతీష్ ప్రభాకర్ ప్యానల్ అండతో ఆయన ప్రజల ముందుకు రావడం, ప్రచార రథంతో రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించడం బాపట్ల ఎన్నికల పోటీలో కొత్త ఆసక్తిని కలిగిస్తోంది ఈ పరిణామం మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు పట్టణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ధర్మవరంలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థి సీతారామరాజుకు ప్రజల బ్రహ్మరథం

--ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి

-- అడుగడుగునా హారతులు.. పూల వర్షంతో ఘన స్వాగతం

-- 7, 8 వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన సీతారామరాజు

-- గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ



కాకినాడ జిల్లా నవంబర్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు సోదరుడు ముదునూరి సీతారామరాజుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో నవంబర్ 16న సీతారామరాజు తన సోదరుడు ముదునూరి మురళీకృష్ణంరాజు, గ్రామ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి 7, 8 వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనతో పాటు 7వ వార్డు అభ్యర్థి ఊబ రత్నశారా జెస్సీ భాయ్, 8వ వార్డు అభ్యర్థి అంబటి రాజు రాణిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

అడుగడుగునా హారతులు.. పూల వర్షం!

ప్రచారంలో భాగంగా సీతారామరాజు, మురళీకృష్ణం రాజుకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా, పలుచోట్ల పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజలు వారికీ బ్రహ్మరథం పట్టారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలిచి ధర్మవరం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సీతారామరాజు హామీ ఇస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా ఎల్లంకి రజిని నామినేషన్



చిప్పగిరి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని సచివాలయంలో టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా ఎల్లంకి రజిని సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు గోవిందస్వామిని దర్శించుకున్న ఆమెకు టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా మద్దతు పలికారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆమె నామినేషన్ పత్రాలను సమర్పించారు.గతంలో సర్పంచిగా పనిచేసిన అనుభవంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సేవలందించిన రజిని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపినట్లు స్థానికంగా గుర్తింపు పొందారు. గ్రామ అభివృద్ధిపై అవగాహన, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన ఆమె మరోసారి ప్రజాసేవ లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచారు. గతంలో చేసిన అభివృద్ధి పనులు, అందించిన సేవలే తనకు ప్రజల మద్దతు తెచ్చిపెడతాయనే ఆశాభావంతో ఆమె ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయ, పోతురాజు రాముడు, దేవక్క, జయన్న, అమరేష్, నారాయణస్వామి, కత్రిమాల రామంజి, యాపమాన్ మల్లయ్య, జనార్ధనస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

వి.ఎస్.డి.ఎస్, ప్రాంగణంలో బాలల దినోత్సవ వేడుకలు!..

అంబరాన్ని అంటిన సంబరాలు!..గిరిజన సంస్కృతులతో ఆధరకొట్టిన చిన్నారులు!..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణరాజు!..

ఆంధ్రప్రదేశ్ బాలలహక్కుల పరిరక్షణకమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..











వరరామచంద్రాపురం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి ప్రతినిధి) నేటి బాల బాలికలే, చరిత్ర నిర్మాతలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, స్పష్టం చేశారు. సోమవారం, పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం రేఖపల్లి గ్రామంలో ఏఎస్డీఎస్, సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ వి. సూర్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజన ప్రాంతాలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యాపరమైన ప్రతిభా ప్రదర్శనలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ వి. సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న పిల్లలు తమలోని ప్రతిభను సాంస్కృతిక, విద్యాపరమైన కార్యక్రమాల ద్వారా వెలికి తీయడం ఎంతో సంతోషకరమన్నారు. ఇలాంటి వేదికలు బాలల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మకతకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైనవిద్య, సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించి ప్రోత్సాహించినప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజం పై అవగాహన అవసరమని వివరించారు. సమాజాన్ని అర్థం చేసుకొనే జ్ఞానాన్ని ప్రశ్నించే తత్వం అవసరమేనని విజ్ఞప్తి చేశారు. చదవుతో పాటు క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, సంస్కారం, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ విద్య, విజ్ఞానం, క్రీడలు, ఇతరత్ర అన్నీ రంగాల్లో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు. ఇక్కడ ప్రతీ చిన్నారులోనూ ఏదో ఒక అద్భుతమైన ప్రత్యేకత దాగిఉందని,దానిని వెలికి తీసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రోత్సహించాలని కోరారు. పుస్తకం చేత పట్టుకొని భవిష్యత్ తీర్చిదిద్దు కోవాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల నుండి మార్పు అక్షరజ్ఞానానికే సాధ్యమని, ఉద్యతో పాటు విశిష్టమైన లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఏఎస్డీఎస్ వ్యవస్థాపకులు డైరెక్టర్, రాష్ట్ర బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా తమసంస్థ బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, బాలల దినోత్సవ వేడుకల నిర్వహణతో పాటు అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. సంస్థ నిరంతర కృషి, ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల గతంతో పోలిస్తే బాల్య వివాహాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లోని ప్రతి బాలబాలిక ఉన్నత చదువులు చదివి,ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక, చింతూరు మండలాలకు చెందిన తొమ్మిది కళాశాలల విద్యార్థులు, చిన్నారులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, కళలను ప్రతి బింబించే ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు, కళా ప్రదర్శనలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. అలాగే మారుమూల ప్రాంతాల్లో విద్యాసేవలు అందిస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థులు,ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి బెస్ట్ అవార్డుల కింద ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి, బాలల సంక్షేమానికి సేవలందిస్తున్న వారిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు వెంకట పద్మలత,డాక్టర్ పి. నాగమానస, ఎం. సూర్యనారాయణ, చల్ల మధుసూదన్ రావు, మండల తహసీల్దార్ సరస్వతి, స్థానిక స్టేషన్ ఎస్సై సాధిక్,పోలీస్ సిబ్బంది లక్ష్మవరం, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దలీఫ్, ఐసీడీఎస్ సీడీపీఓ మల్లిక, కే.ఆర్.పురం, సూపర్వైజర్ నయోమి రాణి తదితరులు పాల్గొన్నారు .ఏఎస్డీఎస్ ప్రాజెక్టు మేనేజర్ సాత్విక్, సంస్థ సిబ్బంది, వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

నందికొట్కూరు పట్టణంలో టీడీపీ నాయకులు ఐక్యత లోపం వల్లే కౌన్సిల్ లో దెబ్బ తగిలింది

భవిష్యత్ లో ఈ పొరపాటు జరుగకుండా టీడీపీ చేస్తుంది.

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపల్ ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందడం జరిగిందని. టీడీపీ నాయకుల ఐక్యత లోపల వల్ల కొంత నష్టం జరిగిన మాట వాస్తవమని, ఆ లోటు టీడీపీ భర్తీ చేసి భవిష్యత్ లో మనమందరం కలిసి పనిచేసుకోవాలి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు 24 గంటలలో 20 గంటలు పని చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఎన్నో పెట్టుబడులు తెస్తూ, యువతకు ఉపాధి, ఉద్యోగాలు, రైతులకు కూడా మంచి చేయాలనే ఉద్దేశంతోనే కష్టపడుతున్నారని, వారికి మనం సంఘీభావం ఉండాలన్నారు. మొత్తానికి కొద్ది ఇబ్బందుల వల్ల. అనివార్య కారణాల వల్ల నందికొట్కూరు పట్టణంలో తెలుగు దేశం పార్టీ గెలవలేకపోయింది. తప్పిదాలు ఎక్కడ జరిగాయి అవన్నీ సరి చేసుకుని ముందుకు వెళ్దాం అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు ఓటమి అనేది బాధ ఉంటుంది. కానీ



అది కాకుండా మన నందికొట్కూరు నియోజకవర్గం లో 30, 40 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుంద న్నారు. కొంతమంది వైసీపీ నాయకులు హైదరాబాదు నుండి ఇక్కడికి వచ్చి ఇక్కడ పెత్తనం చేయడానికి చూస్తున్నారని, ఇక్కడ ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తలవంచకుండా తెలుగుదేశం పార్టీ జెండా కట్టెందుకే సిద్ధంగా ఉన్నారని, వైసీపీ



నాయకుల తల దించుతాము కానీ. ఒకరికి భయపడి తల ఎప్పుడు దించము, పార్టీ కోసం కష్టపడుతూ నందికొట్కూరులో తెలుగుదేశం జెండా ఎగరవేస్తాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో దాసి సుధాకర్ రెడ్డి, పల్లె రఘురాం రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మురళి రెడ్డి, చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు భారీగా నామినేషన్లు.. సర్పంచ్‌కు 51, వార్డు సభ్యులకు 78 దాఖలు

రెండు రోజుల్లో మొత్తం సర్పంచ్ స్థానాలకు 59, వార్డు సభ్యులకు 85 నామినేషన్లు:- ఎంపీడీవో వరలక్ష్మి

హాలహర్వి మండలం నవంబర్ 16, ప్రజాజ్యోతి న్యూస్:- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హాలహర్వి మండలంలో నామినేషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. రెండో రోజు (నవంబర్ 16) మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ స్థానాలకు 51 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 78 నామినేషన్లు దాఖలయ్యాయి.మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 8, వార్డు సభ్యులకు 7 నామినేషన్లు దాఖలు కాగా, రెండో రోజు నామినేషన్లతో కలిపి ఇప్పటివరకు సర్పంచ్ స్థానాలకు మొత్తం 59, వార్డు సభ్యుల స్థానాలకు 85 నామినేషన్లు నమోదయ్యాయి.సర్పంచ్ స్థానాలకు సంబంధించి బాపురం 6, బెవినహాల్ 3, బిలేహాల్ 2, చింతకుంట 11, గూళ్యం 6, హోలహర్వి 6, హర్దగేరి 2, కామినేహాల్ 2, కొక్కరచేడు 3, మల్లికార్జునపల్లి 6, మెదేహాల్ 1, నిట్రవట్టి 2, సిద్ధాపురం 2, టీ. సాకిబండ 2, విరుపాపురం 5 నామినేషన్లు దాఖలయ్యాయి.వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించి హోలహర్వి గ్రామ పంచాయతీలో అత్యధికంగా 21 నామినేషన్లు నమోదయ్యాయి. కొక్కరచేడు, నిట్రవట్టి, బిలేహాల్ గ్రామాల్లో కూడా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.మొత్తంగా



మండలంలో ఎన్నికల సందడి నెలకొనగా, అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు ఆసక్తి చూపుతున్నారు.

కంబదూరు సర్పంచ్ అభ్యర్థిగా గంగాదేవి ఆనందరాజ్ నామినేషన్ దాఖలు



కంబదూరు నవంబర్:16(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,కంబదూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గంగాదేవి ఆనందరాజ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆమె బరిలో నిలవనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు.కంబదూరు పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

నంచర్ల సర్పంచ్ అభ్యర్థిగా గుమ్మనూరు కమలమ్మ నామినేషన్



చిప్పగిరి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి): కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం నంచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. కూటమి తరఫున నంచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గుమ్మనూరు నారాయణ భార్య గుమ్మనూరు కమలమ్మ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆమె నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు.గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కమలమ్మ ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రహదారుల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజలకు అవసరమైన సదుపాయాల మెరుగుదలకు కృషి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నంచర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే ఆశయంతో ఆమె నామినేషన్ దాఖలు చేశారు.కూటమి తరఫున కమలమ్మ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలవడంతో నంచర్ల గ్రామంలో ఎన్నికల సందడి మరింత పెరిగింది. రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకోనుంది.

కుందనగుర్తి అభివృద్ధే లక్ష్యం.. సర్పంచ్ అభ్యర్థిగా ఎం. భవాని నామినేషన్



చిప్పగిరి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి): చిప్పగిరి మండలంలోని కుందనగుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎం. భవాని నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు.ఈ సందర్భంగా ఎం. భవాని మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో నెలకొన్న రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు వంటి ప్రజలకు అవసరమైన సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను తెలుసుకుంటూ గ్రామాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడమే తన ఉద్దేశమని భవాని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ అవసరమైన సదుపాయాలు అందేలా కృషి చేస్తూ, కుందనగుర్తి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఆమె వెల్లడించారు.

పర్వత సత్యవేణికి అంబేద్కర్ నగర్ దళితవాడ సంపూర్ణ మద్దతు!



శంఖవరం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి న్యూస్): శంఖవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పర్వత సత్యవేణికి అంబేద్కర్ నగర్ (దళితవాడ) కాలనీ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శంఖవరం గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ స్వగృహంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ అభ్యర్థి పర్వత సత్యవేణి కాలనీకి చెందిన మహిళలు, పెద్దలు, యువకులను కలిసి తనకు మద్దతు తెలిపి విజయానికి సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన అంబేద్కర్ నగర్ దళితవాడ కాలనీ మహిళలు, పెద్దలు, యువకులు పర్వత సత్యవేణికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆమె విజయానికి ఐక్యంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

చిప్పగిరి సర్పంచ్ అభ్యర్థిగా తిమ్మారెడ్డి పెద్ద కోడలు లిఖితారెడ్డి నామినేషన్







ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

చిప్పగిరి నవంబర్ 16 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తిమ్మారెడ్డి కోడలు లిఖితారెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా లిఖితారెడ్డికి పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో తిమ్మారెడ్డి కుటుంబం సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం అభినందనీయమన్నారు. చిప్పగిరి గ్రామ ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో నామినేషన్ దాఖలు చేసిన లిఖితారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ ప్రజలందరూ లిఖితారెడ్డికి మద్దతు తెలిపి, ఈ నెల 26న జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. లిఖితారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి చిప్పగిరి గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు బుసినే శ్రీరాములు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బుసినే చంద్రశేఖర్, డాక్టర్ కిరణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్‌రెడ్డి, ఎంపీటీసీలు చెరువు మహానంది, కొలిమి సర్వర్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూటూరు మారయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, చిప్పగిరి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం







గుంతకల్లు నవంబర్ 16 (ప్రజా జ్యోతి): పట్టణంలోని పాత బస్టాండ్ లో గల శ్రీ పోలేరమ్మ దేవాలయం 3వ వార్షికోత్సవం సందర్భంగా మేస్త్రి దొడ్డప్ప సహకారంతో నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ పోలేరమ్మ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంత మైనది. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ముఖ్యంగా పేద మరియు నిరుపేద కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు ప్రజలు పాల్గొని వైద్య సేవలను సద్వినియో గం చేసుకున్నారు. ఈ శిబిరంలో వైద్య నిపుణుల చే ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సంప్రదింపులు, ఉచిత మందుల పంపిణీ, బీపీ మరియు షుగర్ పరీక్షలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మహిళలు, పురుషులు, వృద్ధులు మరియు చిన్నపిల్లలకు అవసరమైన వైద్య సలహా లు అందించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సేవలు అందించిన వైద్య బృందం డాక్టర్ పత్తి హిమబిందు, డాక్టర్ ఏ. విక్రమ్, డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, డాక్టర్ సంతోష్, డాక్టర్ రాఘవేంద్ర వెంకట్ వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నారాయణ నాయక్ మాట్లాడుతూ పేద మరియు నిరుపేద ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో భవిష్యత్తులో కూడా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తా మని వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన మేస్త్రి దొడ్డప్ప కి, వైద్య సేవలు అందించిన వైద్య బృందానికి, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారికి, కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ అధ్యక్షులు నారాయణ నాయక్ కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైద్య బృందం డాక్టర్ కృష్ణ నాయక్, జిఎం వెంకట చలపతి, ఈఓ రాముడు, శంకర్ నాయక్, గుర్రం సూర్యనారాయణ, చంద్రకళ, రెడ్డి కుమారి, దస్తగిరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన స్వాగతం





వందలాదిగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు.
నందికొట్కూరు పట్టణంలో బైరెడ్డికే జై అనే నినాదాలు, హర్షధ్వనాలు

ప్రజా జ్యోతి నందికొట్కూరు నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణానికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వస్తున్నారన్న సమాచారంతో నందికొట్కూరు నియోజకవర్గం లోని ప్రతి మండలం నుంచి వందలాది మంది సోమవారం తరలివచ్చారు.హర్షధ్వనాలు. బాణ సంచాలతో మార్మోగిన నందికొట్కూరు పట్టణం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆత్మకూరు రోడ్డు జెమ్మి చెట్టు వద్ద నూతన శివాలయ నిర్మాణం భూమి పూజ. అనంతరం నందికొట్కూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు పక్కనే ఉన్న సుకులా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం కోట వీధిలో అభయ ఆంజనేయస్వామి. తిరుమల మల్లేశ్వర స్వామి. సూర్యనారాయణ. వీరభద్ర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రతి ఒక్కరుని పలకరిస్తూ ముందుకు సాగారు. డాక్టర్ బైరెడ్డి శబరిని ప్రతి ఒక్కరు అమ్మగారు మీరు బైరెడ్డి రాజశేఖరరెడ్డి బిడ్డనా నాన్న బాగున్నారా మీరు రావడం మా అదృష్టమని వృద్ధులు పలకరించడం ప్రతి ఒక్కరికీ ఆప్యాయతకు ఇంత విలువ ఉంటుందా అనేది చర్చించుకుంటున్నారు. 29వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జి భాస్కర్ రెడ్డి. 30 వ వార్డు కౌన్సిలర్ టిడిపి అభ్యర్థి జి విజయలక్ష్మి ఈ మధ్యనే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయలసీమ ఉద్యమ నేత రైతు బాంధవుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేయడం జరిగింది. భాస్కర్ రెడ్డి పిలుపుమేరకు డాక్టర్ బైరెడ్డి శబరి .మాజీ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి.పల్లె రఘురాం రెడ్డి. చెరుకు చెర్ల రఘురామయ్య. మురళీధర్ రెడ్డి. బంగారు వెంకటేశ్వర్లు. జూపాడు బంగ్లా మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు. గుణశేఖర్ రెడ్డి. శాకాహార అన్నపూర్ణ హోటల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నమ్మినబంటు సంజీవరెడ్డి. మాజీ కౌన్సిలర్ చాంద్ భాష. జి మహేశ్వర్ రెడ్డి. జి పుల్లారెడ్డి. మోహన్ రెడ్డి. రమణారెడ్డి. భాను ప్రసాద్ రెడ్డి. బత్తుల శ్రీకాంత్. విజ్జి. కప్పడి శెట్టి రవి ప్రసాద్. పగిడ్యాల జయరాం రెడ్డి. బీరవోలు జయరాములు. పల్లె సత్యం రెడ్డి.లక్ష్మాపురం సురేష్ రెడ్డి.మహ్మద్ భాష. సుజాత వెంకట్. బైరెడ్డి అభిమానులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కుందుర్పి పోలీస్ స్టేషన్ లో ఈ నెల 18న వాహనాల వేలం.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ఎస్సై.మహేష్.



కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:– నవంబర్ 16,2026,(ప్రజా జ్యోతి న్యూస్.) కుందుర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ఆరు ద్విచక్ర వాహనాలను ఈ నెల 18వ తేదీన వేలం వేయనున్నట్లు ఎస్ఐ.మహేష్ తెలిపారు. ఈ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గలవారు కుందుర్పి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫొటో ను సంప్రదించాలని సూచించారు.ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

చింతలచెరువు సర్పంచ్ అభ్యర్థిగా నరసమ్మ నామినేషన్



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి) బద్వేల్ మండలం చింతలచెరువు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) బలపరిచిన అభ్యర్థిగా బిజివేముల నరసమ్మ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. బిజివేముల రమణారెడ్డి సతీమణి అయిన నరసమ్మ ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆమె నామినేషన్ దాఖలు చేయడంతో చింతలచెరువు పంచాయతీ లో ఎన్నికల సందడి నెలకొంది. టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా ఆమె ఎన్నికల బరిలో నిలిచారు.

ప్రక్కిలంక పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కొప్పాక కోట్నీస్ నామినేషన్ దాఖలు గ్రామ అభివృద్ధి అభివృద్ధే లక్ష్యం



తాళ్లపూడి, నవంబర్ 16, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలం ప్రక్కలంక గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కొప్పాక విజయసాగర్ కోట్నీస్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామస్తులు, మద్దతుదారులు, యువకులు భారీగా తరలిరావడంతో నామినేషన్ కార్యక్రమం సందడిగా సాగింది.నామినేషన్ దాఖలు చేసిన అనంతరం విజయసాగర్ (కోట్నీస్)మాట్లాడుతూ గ్రామస్తుల ఆశీస్సులతోనే తాను బరిలోకి దిగానని, ప్రక్కలంక గ్రామ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో తాను ఎంపీపీగా పనిచేసిన అనుభవం ఉందని ఆ అనుభవంతో గ్రామంలోని ప్రతి సమస్య తనకు తెలుసని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు.తన తండ్రి హయాంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అదే స్ఫూర్తితో తాను కూడా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని విజయసాగర్ అన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన కర్తవ్యమని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు

చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి 3 నెలల జైలు!

--రూ.6 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రత్తిపాడు న్యాయస్థానం ఆదేశం



కాకినాడ జిల్లా నవంబర్ 16(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) చెక్ బౌన్స్ కేసులో ప్రత్తిపాడు న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. సుదీర్ఘ విచారణ అనంతరం ముద్దాయికి మూడు నెలల జైలు శిక్ష విధించడంతో పాటు ఫిర్యాదుదారుడికి రూ.6 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. సీసీ నెంబర్ 251/2018గా నమోదైన ఈ కేసులో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన సత్యాడ జానకిదేవి ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. ఫిర్యాదుదారు నక్కా సింహాచలం తరఫున న్యాయవాది పలివెల నాగేంద్ర రాజు సమర్థవంతంగా వాదనలు వినిపించారు. చెక్ బౌన్స్‌కు సంబంధించిన చట్టపరమైన అంశాలను కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. న్యాయవాది వాదనలు, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం ముద్దాయి సత్యాడ జానకిదేవికి మూడు నెలల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా ఫిర్యాదుదారుడికి రూ.6 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది. చెక్కుల జారీ విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఈ తీర్పు స్పష్టం చేసింది. న్యాయస్థానం తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తుందని ఫిర్యాదుదారు తరఫు న్యాయవాది పలివెల నాగేంద్ర రాజు పేర్కొన్నారు.

రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి బొడ్డేపల్లి అజిత కుమారి

– వైఎస్సార్‌సీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు..

– మద్దతుగా నిలిచిన పార్టీ నాయకులు ,కార్యకర్తలు







అమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ : అమదాలవలస మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని కైవసం చేసుకునే లక్ష్యంతో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతున్నాయి. ఈ క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బొడ్డేపల్లి అజిత కుమారి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ అధిష్ఠానం ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ఎన్నికల పోరులో అధికారికంగా అడుగుపెట్టిన ఆమెకు పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు.

రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం..

బొడ్డేపల్లి అజిత కుమారి అభ్యర్థిత్వానికి ఆమె కుటుంబ రాజకీయ నేపథ్యం ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఆమె భర్త వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్‌కు గతంలో ఆమదాలవలస మున్సిపాలిటీ రాజకీయాలతో పాటు పార్టీ వ్యవహారాల్లోనూ మంచి అనుభవం ఉంది. రాజకీయ రంగంలో ఉన్న పరిచయాలు, స్థానికంగా ప్రజలతో ఉన్న సంబంధాలు కుటుంబానికి రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చాయి. ఈ నేపథ్యంలో రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన అజిత కుమారికి వైఎస్సార్‌సీపీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం ఆసక్తికరంగా మారింది.

అధిష్ఠానం నమ్మకంతో ఎన్నికల బరిలోకి..

మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఆమె పేరును ఖరారు చేయడం ద్వారా వైఎస్సార్‌సీపీ అధిష్ఠానంకు ఆమెపై ఉన్న నమ్మకాన్ని నిరూపించింది. రాజకీయం అనుభవం కలిగిన అజిత కుమారి పోటీ బరిలో నిలిస్తే విజయావకాశాలు మెండుగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

ప్రజలు అవకాశం కల్పిస్తే అభివృద్ధికి కృషి చేస్తా..


మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే ఆమదాలవలస మున్సిపాలిటీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని బొడ్డేపల్లి అజిత కుమారి పేర్కొన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని, ప్రజలు తనకు మద్దతుగా నిలవాలని కోరారు.

గజ్జనపూడి సర్పంచ్ పీఠంపై ఉత్కంఠ

-- కూటమిలో భగ్గుమన్న విభేదాలు!

-- ?పాత కక్షలు, రెబల్ పోటీతో వేడెక్కిన గ్రామ రాజకీయం

-- ?అధిష్ఠానం మద్దతు ఎవరికన్నాది సర్వత్రా ఆసక్తి.!



కాకినాడ జిల్లా నవంబర్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)ప్రత్తిపాడు మండలంలో గజ్జనపూడి గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ కూటమి నేతల మధ్య అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. గత ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులే, ప్రస్తుతం సర్పంచ్ బరిలో రెబల్‌గా దిగడంపై స్థానిక టీడీపీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గత ఎన్నికల పరాజయంపై ఆరోపణలు

గ్రామ టీడీపీ నాయకులు వెల్లడించిన వివరాల ప్రకారం ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి పక్షాల మధ్య సరైన సఖ్యత లేకపోవడం వల్ల అధికార పార్టీ అభ్యర్థి గొంప రామలక్ష్మి గంగరాజు పరాజయం పాలయ్యారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న వైసీపీ అభ్యర్థి సుమారు 200 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే, గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పల్లా గోపి ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థికి అంతర్గతంగా సహకరించడం వల్లే కూటమి అభ్యర్థులు ఓడిపోయారని గ్రామ టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారూ

రెబల్ అభ్యర్థితో రసవత్తరంగా పోరు

ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో కూటమి తరఫున దాకారపు సత్య కృష్ణ బరిలో నిలిచారు. అయితే, గత ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పల్లా గోపి వర్గం నుంచి ఆయన సతీమణి పల్లా పద్మ గోపి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఒకే కూటమి నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

అధిష్ఠానం నిర్ణయంపైనే అందరి దృష్టి

పార్టీకి నష్టం కలిగించిన వారికే తిరిగి అవకాశం ఇస్తారా, లేక నిబద్ధతతో పనిచేస్తున్న వారికి అండగా నిలుస్తారా అని స్థానిక నాయకులు ప్రశ్నిస్తున్నారు. దాకారపు సత్య కృష్ణ, పల్లా పద్మ గోపిలలో కూటమి అధిష్ఠానం అధికారికంగా ఎవరికి మద్దతు ప్రకటిస్తుందనే దానిపై గజ్జనపూడి రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

"అక్వాన్" తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-- ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి

చింతూరు నవంబర్ 16 ప్రజాజ్యోతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో, తుపాను ప్రభావంతో నవంబర్ 17, 18, 19, 20, 21 తేదీలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పోలవరం జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి సూచించారు.పోలవరం జిల్లాలోని 12 మండలాలైన రాజమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, గంగవరం, వై. రామవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, చింతూరు, ఎటపాక, వర రామచంద్రపురం, గుర్తేడు తదితర మండలాల్లో తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తుపాను ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా, రహదారులు, రవాణా వ్యవస్థకు అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మూగజీవాలకు, వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దట్టమైన అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, వాగులు, వంకలు, సెలయేర్లు అధికంగా ఉన్న పోలవరం జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.తుపాను కారణంగా రహదారులపై కూలిపోయిన చెట్లను తక్షణమే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని – నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని .ప్రమాదకరమైన వాగులు, వంకలు, కల్వర్టుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయాలని కోరారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి అత్యవసర సహాయక చర్యలకు సిద్ధగా ఉండాలని అధికారులు ఆదేశించారు .– అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని . ముఖ్యంగా వాగులు, వంకలు, నదులు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు .నిత్యావసర ఆహార పదార్థాలు, తాగునీరు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని .మొబైల్ ఫోన్లను పూర్తిస్థాయిలో ఛార్జింగ్ చేసుకోవడంతో పాటు అవసరమైన అత్యవసర సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు .విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని – అధికారుల సూచనలు, వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలన్నారు .ప్రజలకు ఎలాంటి ఆపద ఎదురైనా పోలవరం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తుపాను సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని, ప్రజలు ఆందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండి పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి కోరారు.



హలహర్వి సర్పంచ్ అభ్యర్థిగా దలవాయి తిప్పమ్మ నామినేషన్ దాఖలు.

ఒక్క అవకాశం – మార్పు కోసం



హలహర్వి మండలం నవంబర్ 16 ప్రజాజ్యోతి న్యూస్:–స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా హలహర్వి గ్రామ పంచాయతీ పరిధిలోని మజరా గ్రామమైన మాచనూరు కు చెందిన దలవాయి తిప్పమ్మ సోమవారం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క అవకాశం మార్పు కోసం తనను సర్పంచ్‌గా గెలిపిస్తే హలహర్వి గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపిస్తానని తెలిపారు. గ్రామాల రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతి అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా కోన రఘుపతి వ్యూహాలు. అభ్యర్థులకు అండగా నిలిచి భరోసా

నామినేషన్ల చివరి రోజు అభ్యర్థులతో మమేకం.

ఎన్నికల్లో మెజారిటీ సాధిస్తామని ధీమా



బాపట్ల నవంబర్ 16 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్ బాబుతో పాటు 44 వార్డులకు చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అభ్యర్థులకు అండగా నిలిచి, వారిలో ధైర్యం నింపారు. రానున్న ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుత రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కొంతమంది పార్టీకి రాజీనామాలు చేసి కొత్త అభ్యర్థులను బరిలోకి దించడం కంటే, ఇప్పటికే రాజకీయంగా ఉన్న అభ్యర్థుల్లో తగిన వారిని ఎంపిక చేసి బలపరచడం మంచిదని కోన రఘుపతి అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల్లో అనవసరమైన గందరగోళం ఉండదని పేర్కొన్నారు.రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన కోన రఘుపతి ప్రస్తుత రాజకీయ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తూ, మారుతున్న సమీకరణాలకు అనుగుణంగా తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రత్యర్థుల రాజకీయ అడుగులను అంచనా వేస్తూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ఆయన రాజకీయ అనుభవానికి నిదర్శనంగా పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్నికల వేళ అభ్యర్థులకు అండగా నిలవడంతో పాటు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థులు కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు

ఎన్‌డీఆర్‌ఎఫ్ సహకారంతో గుంతకల్లు డివిజన్‌లో భారీ స్థాయిలో రైల్వే ప్రమాద సహాయక విన్యాసాలు విజయవంతం



గుంతకల్లు నవంబర్ 16 (ప్రజా జ్యోతి): రైల్వే ప్రయాణికుల రైళ్లలో ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర పరిస్థితులను సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు వివిధ శాఖల సంసిద్ధత, స్పందన సామర్థ్యం, సమన్వయాన్ని అంచనా వేసే లక్ష్యంతో జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) సహకారం తో సోమవారం గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని తాడపత్రి రైల్వే స్టేషన్లో భారీ స్థాయిలో రైల్వే ప్రమాద సహాయక విన్యాసాలను విజయవం తంగా నిర్వహించారు. ఈ విన్యాసాలకు డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్‌ఎం) చంద్ర ఎస్. గుప్తా, ఎన్‌డీఆర్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (సీఎంఎస్), డిప్యూటీ సీఏఈ/హెచ్‌క్యూ/విశాఖపట్నం, డిప్యూటి సీఎస్ఓ/మెకానికల్/విశాఖపట్నం, సంబంధిత శాఖల అధికారులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, రాష్ట్ర పోలీసు అధికారులు, స్థానిక పౌర పరిపాలనా విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమన్వయం తో కూడిన సహాయక బృందాలు అగ్నిమాపక చర్యలు, గ్యాస్ కట్టింగ్ పరికరాల ద్వారా బోగీలను కత్తిరించడం, ప్రయాణికు లను రక్షించడం వంటి చర్యలను సమర్థవంతంగా ప్రదర్శించాయి. ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులను బోగీల తలుపులు, కిటికీలు, పైకప్పు భాగాల ద్వారా సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ప్రక్రియను విజయవంతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సహాయక బృందాలు తమ నైపుణ్యాన్ని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. ఈ విన్యాసాల్లో సీనియర్ రైల్వే అధికారులు, ఎన్‌డీ ఆర్‌ఎఫ్ బృందాలు, వైద్య సిబ్బంది, స్థానిక పోలీసులు, రైల్వే ప్రమాద సహాయక సిబ్బంది సహా 600 మందికి పైగా పాల్గొన్నారు. మొత్తం సహాయక చర్యలను కేవలం 93 నిమిషాల్లో విజయవం తంగా పూర్తి చేశారు. వివిధ శాఖల మధ్య అద్భుతమైన సమన్వయం, కార్యాచరణ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యానికి ఈ విన్యాసా లు నిదర్శనంగా నిలిచాయి.ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర ఎస్. గుప్తా మాట్లాడుతూ, విన్యాసాల్లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అంకితభావంతో చేసిన కృషిని అభినందిం చారు. వారి సమష్టి కృషి, వృత్తిపరమైన నిబద్ధత, ప్రయాణికుల భద్రత పట్ల చూపిన బాధ్యతను ప్రశంసించారు.

డోన్ లో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు







డోన్ ప్రజా జ్యోతి నవంబర్ 16,నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి (ఏపీజేపీఎస్) ఆధ్వర్యంలో సోమవారం డోన్ పట్టణంలోని ఏపీజేపీఎస్ కార్యాలయంలో పాత్రికేయ మిత్రులు సీనియర్ జర్నలిస్టులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. డోన్ నియోజకవర్గ ఏపీజేపీఎస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శివరామయ్య ఆచారి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శివరామయ్య ఆచారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నది పాత్రికేయ రంగమేనని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పాలనలోని లోటుపాట్లను ఎత్తిచూపడం6, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం పాత్రికేయుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వృత్తిపరమైన భద్రత, గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత వంటి అంశాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఏపీజేపీఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులందరూ వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి ఐక్యంగా ఉంటూ వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, పాత్రికేయులు కలిసి కేక్ కట్ చేసి జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమానికి కేక్ స్పాన్సర్ చేసిన క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు సీహెచ్ ఆదంను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు పెన్నులను పంపిణీ చేయగా, బీజేపీ జిల్లా ఐటీ కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు స్వీట్లు పంపిణీ చేశారు.

సీనియర్ పాత్రికేయులకు ఘన సన్మానం

కార్యక్రమంలో భాగంగా జర్నలిజం రంగంలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సాక్షి విజయ మోహన్ నాయుడు, ఆంధ్ర అక్షరం శివరామయ్య ఆచారి, ఆర్టీవీ జెర్మియా, విశాలాంధ్ర రూరల్ సుధాకర్, ఆంధ్రజ్యోతి రూరల్ మనిధర్, సాక్షి లక్ష్మీనారాయణ, టాప్ తెలుగు మీడియా విజయ్‌లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుల సేవలను నాయకులు కొనియాడారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, సమాజ అభివృద్ధికి తమ కలం ద్వారా కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సీనియర్ల అనుభవం, మార్గదర్శకత్వం నేటి యువ పాత్రికేయులకు ఎంతో అవసరమని అన్నారు. అనంతరం పాత్రికేయులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు.

పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో ఏపీజేపీఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, సహాయ కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి జయకర్, కమిటీ సభ్యులు రంగన్న గౌడ్, డోన్ నియోజకవర్గ ఏపీజేపీఎస్ కమిటీ ఉపాధ్యక్షులు జెర్మియా, అంజి, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి శ్రీనివాస్ యాదవ్, లీగల్ అడ్వైజర్ శివరామకృష్ణ, పాత్రికేయులు పృథ్వీరాజ్, లక్ష్మన్న, సుధాకర్, ప్రవీణ్, మధు, అసన్ భాష, గంధం శీను, కేశవ, వంశీ, మనిధర్, మధు, రంగారెడ్డి, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు సీహెచ్ ఆదం, పాస్టర్ ప్రవీణ్, బీజేపీ జిల్లా ఐటీ కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి చేతబడి చేయడంపై కలుగొట్లలో కలకలం -

రాజకీయాల్లో చేతబడి కాదు.. ప్రజల తీర్పే అంతిమం



ఎమ్మిగనూరు, నవంబర్ 16 (ప్రజా జ్యోతి): ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో వైఎస్సార్‌సీపీకి చెందిన కురువ చంద్రశేఖర్ ఇంటి సమీపంలో అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చేతబడి చేసినట్లు ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై వారు స్పందిస్తూ రాజకీయాల్లో భయపెట్టే చర్యలకు, మూఢనమ్మకాలకు తావులేదని, ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకమే ముఖ్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి భయపడి వెనక్కి తగ్గకుండా ప్రజల మధ్యకు వెళ్లి వారి మద్దతు కోరాలని పేర్కొన్నారు. కులం, పార్టీ, నాయకత్వం కంటే ప్రజల విశ్వాసమే రాజకీయాలకు పునాది అని తెలిపారు .

టిడిపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి జ్యోతి



గోపవరం నవంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్.....పుట్టాయిపల్లె పంచాయతీ సర్పంచ్ పదవికి తెలుగుదేశం పార్టీ (ఏ)పూ) బలపరిచిన అభ్యర్థినిగా పెద్దిరెడ్డి జ్యోతి గారు ఈరోజు అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోడి రవి కుమార్ రెడ్డి, ఓబుల్ రెడ్డి గార్లతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆమెకు తమ మద్దతు తెలిపారు.

ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ

అభ్యర్థులకు పూర్తి స్వేచ్ఛ కల్పించాం.కలెక్టర్ వినోద్ కుమార్



బాపట్ల నవంబర్ 16 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)బాపట్ల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. నామినేషన్ల చివరి రోజైన సోమవారం బాపట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, హెల్ప్ డెస్క్, చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటల వరకు 164 నామినేషన్లు దాఖలైనట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా నామినేషన్ వేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే విధానం అమలు చేస్తామని తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్‌కు లేదా తన ఫోన్‌కు వాట్సాప్ ద్వారా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఫిర్యాదు చేసిన వారికి రక్షణ కల్పించి, నామినేషన్ వేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ హరికుమార్, మున్సిపల్ కమిషనర్ హోసిని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కడిమెట్ల గ్రామంలో శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ఎమ్మిగనూరు, నవంబర్ 16(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణుడి దేవస్థానానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు పుల్లయ్య స్వామి, నాగభూషణం రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లంగుపర్తి పంచాయితీ సర్పంచ్ బరిలో సిదరి రేఖ.

అనంతగిరి మండలం. నవంబర్ 16. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. లంగుపర్తి పంచాయతీ సర్పంచ్ పోటీ బరిలో పెదబయలు గ్రామానికి చెందిన రేఖ బరిలో ఉంటున్నానని ఆమె సోమవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రిక సమాచారం అందించారు. లంగు బర్తి పంచాయతీ ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తూవేడుకున్నారు.

ధూంధాం గా మందారమేష్ నామినేషన్







జి.కొండూరు :(నవంబర్ 16,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): జి.కొండూరు మండల పరిధిలోని కందులపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున చెగిరెడ్డిపాడు గ్రామానికి చెందిన వైకాపా యువ నేత... మంద రమేష్ జన సమీకరణతో బైకులతో...కారులతో... ఆటోలతో అత్యధిక మంది జన సమీకరణతో చెగిరెడ్డిపాడు నుండి ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ సందర్భంగా మాజీ జడ్పిటిసి మెంబర్ మంద జక్రధరరావు(జక్రి),సర్పంచ్ అభ్యర్థి మందా రమేష్ తో కలిసి అలాగే అత్యధిక మంది మహిళలతో... యువకులతో కలిసి నడుచుకుంటూ రెండు చేతులెత్తి ప్రతి ఒక్కరికి నమస్కరిస్తూ... ర్యాలీ నిర్వహించారు. చెగిరెడ్డిపాడు...కందులపాడు గ్రామ పురవీధుల్లో ఓటర్లు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా మంద రమేష్ కి మీ పవిత్రమైన ఓటు వేయాలని మంద జక్రధరరావు(జక్రి) ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మంద రమేష్ మాట్లాడుతూ తాను సర్పంచ్ గా గెలుపొందితే గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హర్షత కలిగిన వారికి రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు పెన్షన్ల పంపిణీ జరిపిస్తానని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి మంద రమేష్ ఎం.ఏ ఇంగ్లీష్ మీడియం చదివి ఉన్నాడు. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన నాయకుడు మంద రమేష్ ఇతను ఈవెంట్ మేనేజ్మెంట్ నిర్వహిస్తూ ఉంటాడు. మంచి గాయకుడు రాజకీయాలపై మంచి అవగాహన కలిగిన యువ నాయకుడు కావడంతో గ్రామస్తులు అత్యధిక మంది మంద రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని బహిరంగంగానే చెబుతుండటం విశేషం...!!"

చింతలచెరువు సర్పంచ్ అభ్యర్థిగా వైసీపీ బలపరిచిన ద్వారంపూడి లావణ్య నామినేషన్



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి) బద్వేల్ మండలం చింతలచెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైసీపీ బలపరిచిన అభ్యర్థిగా కడప జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సతీమణి ద్వారం పూడి లావణ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.

భీం పోలుపంచాయతీ సర్పంచ్ పోటీ బరిలో వీరమల్ల ఈశ్వరరావు.



అనంతగిరి మండలం. నవంబర్ 16. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. భీం పోలు పంచాయతీ సర్పంచ్ పోటీ బరిలో వీరమల్ల ఈశ్వరరావు ఉంటున్నట్లు సోమవారం నాడు మండల కేంద్రమైన అనంతగిరిలో ప్రజా జ్యోతి దినపత్రికకు తెలిపారు. వీరమల్ల ఈశ్వరరావు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా పనిచేస్తున్నారు

జన సమీకరణతో నామినేషన్ కు తరలివెళ్లిన కూరపాటి నాగలక్ష్మి....!!!





జి.కొండూరు :(నవంబర్ 16,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): జి.కొండూరు మండల పరిధిలోని ఆత్మూరు గ్రామానికి చెందిన కూరపాటి నాగలక్ష్మి ఆత్మూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయటానికి మహిళలతో... యువకులతో... పెద్దలతో కలిసి అత్యధిక మంది జన సమీకరణతో సోమవారం నామినేషన్ కు తరలి వెళ్లారు. కూరపాటి నాగలక్ష్మి నామినేషన్ సందర్భంగా యువకులు బైకులకు జెండాలు కట్టి,కారులు....ఆటోలతో కేరింతల కొడుతూ ఉత్సాహభరితంగా నామినేషన్ కి తరలి వెళ్లారు. గ్రామంలో అత్యధిక మంది ఓటర్లు పార్టీలకు అతీతంగా నామినేషన్ కి తరలి వెళ్లడం విశేషంగా చెప్పవచ్చు. ఈ నామినేషన్ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఆత్మూరు గ్రామంలో ప్రజల్లో మంచి పేరు ఉన్న కూరపాటి నారాయణ, కోడలు కూరపాటి నాగలక్ష్మి బిఏ వరకు ఉన్నత చదువులు చదివి ఎలాంటి గర్వం లేకుండా... మంచి మనసు, వినయం కలిగి ఉమ్మడి కుటుంబంలో రాణిస్తూ.... ఇటు కుటుంబంలోనూ అటు గ్రామంలోను ఓర్పు-నేర్పు కలిగిన గృహణి మహిళగా మంచి పేరు సంపాదించుకుంది. కూరపాటి నాగలక్ష్మి ఆత్మూరు గ్రామానికి సర్పంచ్ గా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని,గ్రామ పెద్దలు పలువురు బహిరంగానే చెబుతుండటం విశేషంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కూరపాటి నాగలక్ష్మి ప్రతికా ముఖంగా మాట్లాడుతూ... తను గ్రామ సర్పంచ్ గా గెలుపొందితే,గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని,హర్షత కలిగిన రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులను పంపిణీ జరుపుతానని అలాగే హర్షత కలిగిన వారికి పెన్షన్లు,ఇళ్ల స్థలాలు పంపిణీ జరిపిస్తానని నాగలక్ష్మి తెలియజేశారు. అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరి ప్రధాన సమస్య కోతులు బెడద అని సర్పంచ్ గా గెలుపొందాక సొంత నిధులతో కోతులను పట్టించి సురక్షిత ప్రాంతాలకు వాటికి ప్రాణహాని లేకుండా కోతులను తరలించి గ్రామంలో కోతుల బెడద లేకుండా చూస్తానని కూరపాటి నాగలక్ష్మి గ్రామస్తులకు హామీ ఇస్తున్నట్లు పత్రికాముఖంగా తెలిపారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మీ పవిత్రమైన....అతి విలువైన ఓటును వేసి గ్రామ అభివృద్ధికి ప్రజాసేవ చేసేటందుకు అవకాశం కల్పించాలని ప్రతి ఒక్కరిని ప్రాధేయపడుతున్నట్లు కోరపాటి నాగలక్ష్మి కోరారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,